సంపుటం 12 సంచిక 6

స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

6 — 1 —1959 హైదరాబాద్ మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

100999

ఆయుర్వేద ఆస్పత్రిలో ప్రేలుడువల్ల 6 గురికి తీవ్రగాయాలు

విశింద్రాబాదు, జనవరి 5: నేడు మార్కెటు స్ట్రీటులోని ఒక ఆయుర్వేద వైద్యశాలలో జరిగిన ప్రేలుడువల్ల ఆయుర్వేద డాక్టరు కె- రాములు మరో ఐదుగురు గాయపడినారు. కొన్ని ఔషధాలు కలుపుచుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన ఇతరులతోపాటు విస్పృహస్థితిలో ఉన్న శ్రీ కె- రాములు కె- ఇ- ఎమ్- ఆస్పత్రిలో చికిత్సకై చేర్పబడినారు.

విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి పరిమితులు

కొత్తఢిల్లీ, జనవరి 5: మద్రాసులో వచ్చేవారం సమావేశం కానున్న కేంద్ర విద్యాసలహాబోర్డు విద్యార్థులు అధ్యాపకుల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడటానికి విద్యాస్థాయి పరిపోషణకు యూనివర్సిటీలలో విద్యార్థుల ప్రవేశాన్ని పరిమితం చేయాలన్న ప్రతిపాదనను చర్చింపగలరు.

విద్యా మంత్రాంగం ఈ సమావేశంలో చర్చించడానికి సిద్ధం చేయబడిన మెమొరాండంలో ఈ ప్రతిపాదన కలదు. ఇంకా దీనిలో అలహాబాదు,బనారస్ విశ్వవిద్యాలయాల విచారణ కమిటీలు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ చైర్‌మన్ చేసిన ప్రతిపాదనలుగూడా కలవు.

గ్రామీణ స్వయంసమృద్ధత సాధనలో కుటీర పరిశ్రమల పాత్ర

ఆర్థికాభివృద్ధికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుపునాదుల వేయాలనిఉద్బోధ

పరిస్థితుల ప్రకారం చట్టాలూ మారాలి

అంతర్జాతీయ జూరిస్టుల సమావేశంలో నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జన 5

న్యాయ సూత్రం ఎల్లప్పుడూ జీవిత సూత్రానికి అను బంధించి నడవాలే గాని దూరమై పోరాదని యీ ఉదయం విజ్ఞాన భవనంలో అంతర్జాతీయ జూరిస్టుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూఅన్నారు. అంతేకాక న్యాయసూత్రం గతంలో ని జీవిత సమస్యలకు జవాబుగా ఉండాలని కూడా నెహ్రూఅన్నారు. అసలు న్యాయసూత్రమంటే మార్పుల కతీతంగా ఉండేదనేభావం ఏర్పడుతుంది. న్యాయసూత్రాల ప్రతి పదిక సిద్ధాంతాలు మారకపోయినా సమయానుగుణంగా వాటి అనువర్తింపు పద్ధతులు మాత్రం మారక తప్పదని నెహ్రూ పేర్కొన్నారు. యుద్ధానికి న్యాయ సూత్రానికి సరిపడదు. అలాగే ప్రస్తుతం ప్రపంచాన్ని ఆక్రమించిన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణానికి న్యాయసూత్రానికి కూడా లంగరం దడు. కాగా యీ పరిస్థితిలో న్యాయ, చట్టం ప్రచ్ఛన్న యుద్ధంవల్ల హత మై పోతున్నాయి. బహిరంగంగా కాక పోయినా లోలోపలైనా శాము కను పరచరాని రృక్పథాల్ని జూరిస్టులు న్యాయమూర్తులూ కనబరుస్తున్నారు అని శ్రీ నెహ్రూ అన్నారు.

న్యాయమూ చట్టంలేకుండా జీవించడమంటే అరాచక స్థితిని కోరుకోడమేనని నెహ్రూ తెలిపారు. కాగా సమాజాన్ని బంధిస్తూ ఒక చట్టం ఉండాలి. చట్టాన్ని సక్రమంగా అమలు పరచగల నిష్పాక్షిక న్యాయమూర్తులుండాలి. ఈ రెండూ అవసరమని నెహ్రూ ఉద్బోధించారు.

యుద్ధ సమయంలో చట్టం పని చేయదు. అప్పట్లో ఎవరివద్ద పెద్దతుపాకి ఉంటే వాడే మధ్యవర్తి, ఇది యుద్ధ భూమిలోనే కాదు. యుద్ధం ప్రభావం పడిన దేశాల్లో కూడా అని నెహ్రూ అన్నారు. యుద్ధంవంటిదే ప్రచ్ఛన్న యుద్ధంకూడా. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంలోకూడా ప్రజల మనస్తత్వాలు అలాగే పనిచేస్తాయి. నిష్పాక్షికంగా సమస్యలను పరిశీలించే జీవిక, సైతన్యం ఉండవు, వ్యవక్కలో మొగ్గాలనిపిస్తుంది అని నెహ్రూ పేర్కొని వాగరకమైన ఆస్తిత్వానికి చట్టం- న్యాయం ప్రాతిపదిక అని ఉద్ఘాటించారు.

చట్టంలో న్యాయ ప్రాతిపదిక సిద్ధాంతాలు కొన్ని ఉంటాయి. వీటిని మారిన పరిస్థితులకు అన్వయించి అనువర్తింపడం చాల ముఖ్యం. పరిస్థితులు మారినప్పుడు యీ అనువర్తింపు కూడా మారలి. లేకుంటే కల్లోలం తప్పదని నెహ్రూ హెచ్చరించారు. వెస్టేండ్ల క్రితం న్యాయం యీ నాడు లేదుకదా అప్పటి న్యాయం యీ నాడు అమలవర్తించదుకదా అని ఆయన అన్నారు.

రెడ్‌క్రాస్ నిధి సేకరణ

కరీంనగర్ జిల్లా ముందంజ

కరీంనగర్, జన 5

రెడ్‌క్రాస్ నిధుల సేకరణ విషయంలో కరీంనగర్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అధిగమించిందని రెడ్‌క్రాస్ సభ్యత్వం 1250 ఉండి నిధి క్రింద రు. 18500 వసూలైందనీ తెలుస్తున్నది.

ఇక స్మాల్ సేవింగ్స్‌స్కీము క్రింద జిల్లానుండి 22న్నర లక్షలు వసూలు కావలసి ఉండగా ఇప్పటికి రు. 14న్నర లక్షలు వసూలయ్యాయి.

నూత్న సంవత్సర వేడుకల సందర్భంగా జనవరి 2 న వివిధ శాఖల అధిపతులకు కలెక్టరు శ్రీ సి. సూర్యారావు విందుజరిపారు. ఆ సమయంలో పై వివరాలందజేస్తూ ఆయన కమ్యూనిటీ అభివృద్ధి స్కీములను ముందుకు కొంపోవలసిన ఆవశ్యకతను గూర్చి ఉద్బోధించారు.

రెడ్‌క్రాస్ నిధి స్టేట్ సెక్రెటరీ శ్రీ ఎ. జి. నాయుడు ఇటీవల కరీంనగర్ జిల్లా పర్యటించి సాగుతున్న కృషిని అభినందించారు, పొదుపు తనం ప్రాధాన్యాన్ని గురించి కలెక్టరు అధికార అనధికారులకు తెలియచేశారు.

1957 లో పెండింగ్‌లోఉన్న ఫైళ్లన్నింటిని మార్చిలెఖాఖరులోగా పూర్తి చేయాల్సిందని కలెక్టరు అధికారులను కోరారు.

అనంత విశ్వంలో సోవియట్ రాకెట్.....

మాస్కో, జనవరి 5

భారత కాలమానం ప్రకారం ఈరాత్రి 8 గంటలకు టాస్ విడుదల చేసిన ప్రకటనను అనుసరించి సోవియట్ కాస్మిక్ రాకెట్ అంతరిక్షంలో తనయానాన్ని సాగిస్తూనే ఉన్నది.

ఐతే ఈ రాకెట్‌నుండి సాంకేతిక సమాచారాన్ని గ్రహించడానికి రేడియో సంబంధాలు పూర్తిగా విడిపోయినవి. ఇది జనవరి 7, 8 తేదీల మధ్య భూమి అంగారక గ్రహాల నడుమ ప్రవేశించి సౌరగోళాన్ని పరదక్షిణించడంలో తన కర్తవ్యను ఏర్పరచు కొనగలదని విశ్వసింపబడుచున్నది.

ఐదు సంవత్సరాలలో ఈ రాకెట్ భూమికి సమీపానికి రాగలదు. అప్పుడు దీని దూరం భూమినుండి 6214 వేల మైళ్ళు ఉండగలదు.

ఈ రాకెట్ సూర్యునిచుట్టు పరిభ్రమించడానికి 447 రోజులు పట్టగలదు. అనగా ఒక సంవత్సరం రెండు నెలల మూడువారాల కొకమారు ఇది సూర్యుని చుట్టగలదు. ఈ రాకెట్ వల్ల గ్రహింపబడిన సాంకేతిక విశేషాలు త్వరలో విడుదల చేయబడగలవని టాస్ ప్రకటనలో పేర్కొనబడినది.

ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయంలో రాష్ట్రగవర్నర్ ప్రసంగం

హైదరాబాదు, జనవరి 5

గ్రామీణ ప్రాంతంలో స్వదేశీ అభిమానాన్ని రేకెత్తించ వలసిన అవసరం గలదని రాష్ట్ర గవర్నర్ భీమసేన సచార్ ఇక్కడ బ్లాక్ లెవల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు సలహా ఇచ్చారు. గ్రామాలు సిరిసంపదలతో తులతూగాలంటే కుటీర పరిశ్రమల అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత కలదన్నారు.

ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయంలో నేటి సాయంత్రం శిక్షణ పొందిన ఈ ఆఫీసర్ల పీడ్కోలు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ భీమసేన సచార్ వీరు గురుతరమైన బాధ్యతల నిర్వర్తింపవలసి ఉన్నదని కుటీర పరిశ్రమల అభివృద్ధిపైననే గ్రామాలు సిరిసంపదలతో తులతూగ గలవన్నారు- ప్లానింగ్‌మంత్రి శ్రీ వి. బి. రాజు ఈ కార్యక్రమానికిఅధ్యక్షతవహించారు.

గాంధేయ సాంప్రదాయాలు గ్రామ పరిశ్రమల సాంకేతిక వివరాల ఈ అధికారులకు బోధించుటకై హైదరాబాద్ ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పరచినది. వీరికి వివిధ కుటీర పరిశ్రమలు నూలు వడకుట, ఖాదీవస్త్రపు నేత దంపుడు బియ్యం పరిశ్రమ చేతి కాగితం తయారీ, మృన్మయ పాత్రలతయారీ మున్నగు వివిధాంశాలు బోధింపబడినవి. శిక్షణ పొందిన 77గురిలో 32 బొంబాయికి 24 మధ్యప్రదేశ్‌కు చెందినవారుకలరు. గ్రామాలలోకుటీరపరిశ్రమలను బాగా వ్యాప్తిలోనికి తేవాలని వీని ప్రాధాన్యాన్ని ప్రజలకు బోధింపచేసి వారికి ఈపరిశ్రమలందు ఆసక్తిని కల్గింపచేసిన గ్రామాల పరిస్థితియే పూర్తిగా మారిపోయి సుఖశాంతవింపగలదన్నారు. రాష్ట్ర గవర్నర్ ఈసమావేశంలో.

భీమసేనసచార్ ఇందుకుగాను అధికారులు ఉత్సాహంతో పని చేయాలని ప్రజలలో కలసి పనిచేయాలని నిజాయతీతో ఆదర్శపాత్రంగా పని చేయాలని సలహా ఇచ్చారు.

గవర్నర్‌ను ఆహ్వానిస్తూ శ్రీరాజమూడవ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతుందని గ్రామాలలో స్వయంసమృద్ధిని సాధించుటకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు పునాదులవేయాలని కోరారు. ఈ విద్యాలయపు ప్రిన్సిపాల్ వి. పోలిరెడ్డిసంస్థ కార్య కలాపాలను వివరించే ఒక నివేదికను చదివి వినిపించారు.

రష్యన్ రాకెట్‌కు 'మెచ్టా' అని నామకరణం

మాస్కో, జనవరి 5

రష్యన్‌లు తమ కాస్మిక్ రాకెట్‌కు 'మెచ్టా' అని పేరు పెట్టారు. రష్యన్ భాషలో ఈ పదమునకు స్వప్నం అని అర్థం.

నేడు ప్రాగ్దాలో స్పేస్ సైంటిస్టు ప్రొఫెసర్ అలగ్జాండర్ కజాంస్కీల్ ఒక వ్యాసాన్ని వ్రాస్తూ ఈరాకెట్ సౌరమండలంలో పదవగోళం కాగలదన్నారు.

వాతావరణ అవరోధాలు లేకుండా రోదసి రహస్యాల పరిశోధించుటకు చంద్రగోళమునకు వెళ్ళగల వాహనాల నిర్మించడం సాధ్యం కాగలరోజులు రాగలవని వీరు పేర్కొన్నారు.

కార్మిక నాయకుని మృతి

బొంబాయి, జనవరి 5

రాజ్యసభ సభ్యుడు అహ్మదాబాద్ కార్మిక నాయకుడు సోమ్‌నాథ్ దేవ్ నేటి మధ్యాహ్నం మరణించాడు. ఈతనికి భార్య నలుగురు కుమారులు ఒక కూతురు కలరు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ సి.సుబ్రహ్మణ్యం?

కాంగ్రెసుమహాసభ ముగింపు సందర్భంలోనే ఆయన పేరు ప్రకటించ బడుతుందట

వాగపూర్, జనవరి 5

శ్రీఢేబర్ తరువాత కాంగ్రెసు అధ్యక్షుడుగా ప్రస్తుత మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఎన్నుకో బడగలరని నిశ్చయంగా తెలుస్తున్నది.

కాంగ్రెసు మహాసభముగింపు సందర్భంలో ఆయనపేరు ప్రకటించబడవచ్చునని కూడ భావించ బడుతున్నది.

జనవరి 6, 7తేదీలలో యిక్కడ సమావేశమయ్యే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ యీవిషయమైంఅంతిమ నిర్ణయాన్ని గైకొనగలదట.

కేంద్ర కమ్యూనిటీదేవన్ల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కాంగ్రెసు అధ్యక్షునిచేయాలనే ప్రయత్నాన్ని వర్కింగ్ కమిటీ లోని పెక్కుమంది సభ్యులు వ్యతిరేకించారట. (టి. ఐ.)

పశ్చిమ పాకిస్తాన్‌లోని గురుద్వారాలు

సందర్శనకు మాస్టర్ తారాసింగ్ ఉత్సుకత

అమృతసర్, జనవరి 5

పశ్చిమ పాకిస్తాన్‌లోగల గురుద్వారాల సందర్శనకు భారత ప్రభుత్వ అనుమతిని కోరుతూ అకాలి నాయకుడు మాస్టర్ తారాసింగ్ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాశాడు. తాము పాకిస్తాన్‌కు కేవలం ఎట్టి రాజకీయ ఉద్దేశాలు లేకుండావ్యక్తిగతంగా మత సంబంధంగా పర్యటింపదలుస్తున్నామని తాము ఆ దేశంలో పర్యటించేప్పుడు ఎట్టి ప్రకటనలు చేయక నిశ్శబ్దంగా ఉండగలమని అవసరమైనచో భారత ప్రభుత్వం తనపై నిఘా ఉంచుటకు తనవెంట ఎవరినైనా పంపవచ్చునని గూడా ఈ లేఖలో తారాసింగ్ వ్రాశాడు.

లంచగొండినేరానికి అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ అరెస్టు

హైదరాబాద్, జన 5

అవినీతి నిరోధకశాఖ పోలీసువారు డిప్యూటీ సూపరింటెండెంటు వాయకత్వాన జనవరి 1 న అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ రామారావు ఒక వ్యాపారస్తునినుండి రు-200 లంచం తీసుకుంటుండగా అరెస్టు చేశారు.

పన్ను కట్టడం విషయంలో అకౌంట్లు సరిచేసి పన్నునుండి విముక్తునిచేయడానికై గ్లోబ్ లోన్ మిల్లుయజమాని నుండి ఆ అధికారి లంచంకోరాడట. వెంటనే ఆ యజమాని అవినీతి నిరోధకశాఖ వారితో చెప్పాడు. రు. 200 నోట్లపై మేజస్ట్రేట్ గుర్తుపెట్టారు. ఆనోట్లు తీసుకువెళ్ళి అనుకున్నరోజున ఆ అధికారికి ఇవ్వడం జరిగింది. వెంటనే సిద్ధంగాఉన్న పోలీసులు ఆ అధికారిని అరెస్టు చేశారు.

దర్యాప్తు సాగుతున్నది. అధికారిని వ్యక్తిగత జాండుపై విడుదల చేశారు.

[ఎ—ఎన్—ఎస్]

త్వరలో ఇండియాకు యు. ఎస్. వ్యవసాయ నిపుణులు

కొత్తఢిల్లీ, జనవరి 5

వ్యవసాయం ఆహార ఉత్పత్తిలో నిపుణులగు 14 గురు అమెరికన్‌లు భారతదేశంలోని ఆహార సమస్యల పరిశీలించి వ్యవసాయోత్పత్తి హెచ్చింపునకు దోహదమిచ్చుటకుగాను త్వరలో ఇక్కడికి రానున్నారు.

ఫోర్డ్ ఫౌండేషన్ ద్వారా ఈ నిపుణుల రాకకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

ముస్లిం మత నాయకుని మృతి

కరాచి, జన 5

సింధులోని సైదాపూర్‌లో దక్షిణ భారతపు ప్రఖ్యాత ముస్లిం మతనాయకుడు మౌలానా సయ్యద్ ముర్తజా మహదలీ మరణించాడు

ఈతను బరోడాలో జన్మించాడు. జీవితంలో చాలాకాలం హైదరాబాద్ మైసూర్ గుజరాత్‌లందు గడిపి ఏడు సంవత్సరాల క్రితం పాకిస్తాన్‌కు వచ్చాడు.

పార్లమెంటు బడ్జెటు సమావేశం

ఫిబ్రవరి 9 న ప్రారంభం.

కొత్త ఢిల్లీ, జనవరి 5

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఫిబ్రవరి 9 వ తేదీన పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

అధ్యక్ష ప్రసంగం తర్వాత ఉభయ సభలు వేర్వేరుగా సమావేశమవుతవి.

అభివృద్ధి బ్లాకులలో జరుగుతున్న పని

పరిశీలనకు ఐక్యరాజ్యసమితి వాల్యుయేషన్ మిషనుసభ్యుల రాక

హైద్రాబాద్, జనవరి 5

కమ్యూనిటీ అభివృది విషయమై జరిగిన కృషిని విలువ కట్టే నల్గురు సభ్యులుగల ఐక్యరాజ్యసమితి మిషన్ రాష్ట్రంలో ఐదురోజుల పాటు పర్యటించే నిమిత్తం నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీనుండి యిక్కడికి వచ్చింది.

ఈ జట్టుకు కెనడా కామన్వెల్తు ఫెడరేషన్ నాయకుడు ఎం.జె. కోడ్డువెల్ నాయకత్వం వహించారు. అందులో డా॥ మార్గరెట్ రీడ్ (లండన్ విశ్వ విద్యాలయ కమ్యూనిటీ అభివృద్ధి ప్రొఫెసర్) ప్రొ॥ రెనెడుమంట్ (ప్యారిస్ విశ్వవిద్యాలయ వ్యవసాయ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్), ఎ. హాక్ (కార్యదర్శి) ఉన్నారు.

ఐక్యరాజ్యసమితి ప్రతిపాదనపై యీ జట్టు పాకిస్తాన్, సిలోన్‌లలో కూడ పర్యటించి ఆయాదేశాలలో ప్రారంభించ బడిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తుంది.

ఈ జట్టు కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమ ఆశయాన్ని గ్రహించి, ప్రజావసరాలకూ, దేశానికి అది ఎంతవరకూ సరిపోతుందో పరిశీలిస్తుంది. ఈ ఆశయాలు ఎంతవరకూ నెరవేరినవో కూడ పరిశీలిస్తుంది. శిక్షణ ఏర్పాట్లు యీ కార్యక్రమాన్ని అమలు జరిపే పద్ధతులను కూడ పరిశీలిస్తుంది. వివిధ రంగాలలో అనుకొన్న పని జరిగిందో లేదో, సాంఘిక రంగంలో యికముందు ఎంతపని జరగగలదో కూడా యీ జట్టు పరిశీలన జరుపుతుంది.

ఈ జట్టు సభ్యులు నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు మరికలసి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమంలో సాధించిన పనినిగురించి చర్చించారు.

రేపు పాద్‌నగర్ వెళ్ళి పంచాయితీ సమితి సభ్యులు, జిల్లాకు బృందంతో చర్చలు జరుపుతారు. పాద్‌నగర్‌లోని మహిళామండలి, యువజన క్లబ్ తదితర సంస్థల్నికూడ చూస్తారు. జనవరి 7వతేదీన విశాఖపట్టణం వెళ్ళి జిల్లాక్ కమిటీ, ఉద్యోగులు తదితర సాంఘిక సంస్థలతో చర్చలు జరుపుతారు.

జనవరి 8న రాజేంద్రనగర్ శిక్షణ కేంద్రాన్ని సందర్శిస్తారు. సాయంత్రం సభ్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయ సాంఘిక శాస్త్ర ప్రొఫెసర్లను కలసి చర్చలు జరుపుతారు.

కమ్యూనిటీ అభివృద్ధి సలహా సంఘ సభ్యులు, అభివృద్ధిక మీషనర్, శాఖాధిపతులతో జనవరి 9వ తేదీన చర్చలు జరిపి విమానంలో మద్రాసుకు ఈ జట్టు ప్రయాణ మవుతుంది.

ఈ జట్టు సభ్యులు "లేక్ వ్యూ" అతిథిగృహంలో బసచేస్తున్నారు.

నాగపూర్ కుకాంగ్రెస్ అధ్యక్షుని రాక

విమానాశ్రయంలో నెహ్రూప్రభృతులకు స్వాగతం

నాగపూర్, జనవరి 5

రేపు ప్రారంభం కానున్న భారత జాతీయ కాంగ్రెస్ 64 మహా సభకు అధ్యక్షత వహించుటకై కాంగ్రెస్ అధ్యక్షులు యు ఎన్. ఢేబర్ నేడు ఢిల్లీ నుండి ఇక్కడికి జనతా ఎక్స్‌ప్రెస్‌లో వచ్చారు.

ఆహ్వానసంఘ చైర్‌మన్ గోపికాయి కన్నమ్‌వార్ కోశాధికారి మనోహర్ భాయ్‌పటేల్ రైల్వేప్లాట్ ఫారంవద్ద కాంగ్రెస్ అధ్యక్షునికిస్వాగతం చెప్పారు. నాగపూర్ మేయర్ ఎమ్. జి. అగర్వాల్ బొంబాయి ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్ విదర్భ ప్రముఖ నాయకుడు ఎమ్. ఎస్. అణే గూడా శ్రీ ఢేబర్‌ను ఆహ్వానించారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు కన్నమ్‌వార్ వెంట కాంగ్రెస్ అధ్యక్షులు ఢేబర్ 64 ఎడ్ల జతలు కట్టబడిన బండిలో ఊరేగించబడివారు. రోడ్డు కిరువైపులా వేల మంది ప్రజ నిలబడి మహాత్మాగాంధికిజై అను నినాదాల్తో అధ్యక్షుని సాదరంగా ఆహ్వానించారు. ఈ ఊరేగింపు 64గేట్లు ఖురియుఅర్చిల గుండా నెమ్మదిగా మహాసభా స్థలికి చేరుకొన్నది. ఈ ఊరేగింపు మహాల్ ప్రాంతానికి వచ్చినప్పుడు దాదాపు 600 నాగపూర్ చెక్స్‌టైల్ వర్కర్స్ నల్లజండాలతోవచ్చి ఢేబర్ వెళ్ళిపోవాలని నినాదాలు చేశారు.

ప్రధాని నెహ్రూ కేంద్ర హోమ్ మంత్రి గోవింద వల్లభ పంత్ శ్రీమతి ఇందిరాగాంధి గూడా ఢిల్లీ నుండి కాంగ్రెస్ మహాసభ సందర్భంగా విమానంలో ఇక్కడికి వచ్చారు. వీరికి విమానాశ్రయంలో బొంబాయి గవర్నర్ శ్రీప్రకాశ ముఖ్యమంత్రి వై. బి. చ్యవన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు స్వాగతం చెప్పారు.

దక్షిణ వియత్‌నామ్‌కు ఇండియా పశుసంపద

సైగాన్, జనవరి 5

కొలంబో ప్రణాళికననుసరించి భారతదేశం దక్షిణ వియత్నామ్‌కు 140 ఎద్దులను పాడిఆవులను పంపినది.

భారీయంత్ర పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీల స్థాపన

మూడవ ప్రణాళికలో అధికప్రాధాన్యం ఇవ్వాలని అధికారుల అభిప్రాయం

కొత్తఢిల్లీ, జనవరి 5

భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన భారీ యంత్రాలు మనదేశంలోనే ఉత్పత్తి కావాలంటే రెండవప్రణాళికలోకన్నా భారీయంత్ర పరికరాల ఉత్పత్తి పరిశ్రమకు మూడవ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసి ఉండగలదని అధికారులు భావిస్తున్నారు.

మూడవ ప్రణాళికను సిద్ధం చేయుటకై వర్కింగ్ గ్రూపులు ఏర్పరచబడినవి. 1959 అంతంవరకు ఈ ప్లాను ముసాయిదాస్వరూపం సిద్ధంకాగలదు. భారత దేశంలాంటి అభివృద్ధిలోపదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు మూడవ ప్రణాళికలో భారతపరిశ్రమలకై ఎక్కువ మొత్తాల కేటాయించడం తప్పనిసరి కాగలదు.

గడచిన కొన్ని సంవత్సరాలలో యంత్ర సామగ్రి దిగుమతుల పైననే మనం మనకు గల విదేశీ ద్రవ్య మారకాన్ని చాలా వినియోగించినాము. మనం ప్రస్తుతానికి ఏడాదికి రు. 125 కోట్ల విలువగల యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకొంటున్నాము. వచ్చేకొన్ని సంవత్సరాలలో ఈ దిగుమతులు రు, 200 కోట్లకు పెరిగినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

భారతదేశంలో భారీ యంత్ర పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీలు స్థాపించడినచో విదేశీమారకాన్ని చాలా భాగం మిగుల్చుకొనవచ్చును. ఇట్టి కీలక ఫ్యాక్టరీల స్థాపనకు తగు చర్యల ప్రభుత్వం తీసుకొన్నది. కొన్ని విదేశాల సహాయాన్ని అర్థించినది కూడా సోవియటు యూనియన్ జర్మోస్లవేకియాలు ఈ సందర్భంలో ముందుకు వస్తున్నాయి. ఈ స్కీములకు తుది రూపు ఇవ్వడానికి భారత వాణిజ్య పరిశ్రమల మంత్రాంగ జాయింటు సెక్రెటరీ డాక్టర్ ఎ. నగరాజారావు మాస్కో, ప్రేగ్‌లకుత్వరలో వెళ్ళనున్నారు. మాస్కో ప్రభుత్వం భారత దేశంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ అభివృద్ధికి 80 మిలియన్‌ల రూబుల్స్ సహాయాన్ని ఇవ్వ అంగీకరించినది. శ్రీ రావు ఇక్కడినుండి జోన్ లండన్‌లకు గూడా వెళ్ళగలరు. భారీ పరిశ్రమల స్థాపనకుగాను తగు ఏర్పాట్లన్నీ ఈ రెండవప్రణాళికాంతంలోనే పూర్తిఅయి మూడవ ప్రణాళికా మధ్యలో ఇవి ఉత్పత్తిని ప్రారంభించగలవు.

ఇండియాకు స్ట్రెప్టోమైసిను

లండన్, జన 5

క్షయవ్యాధి నివారణకు ఉపయోగించే ఐదుటన్నుల స్ట్రెప్టోమైసిన్ ఔషధం యునైటెడ్ స్టేట్సు నుండి ప్రత్యేక విమానంలో భారతదేశానికి పంపబడుచున్నది. 70 లక్షల మందికి ఇంజెక్షన్ చేయుటకు సరిపోవు ఈ ఔషధం వెల 25 మిలియన్ స్టెర్లింగ్‌లు.

పాకిస్తానీయుల దుండగాలు

వరిచేల కోసుకొని వెళ్లుట

కూచ్‌బిహార్, జనవరి 5

పాకిస్తాన్ సాయుధ దళాలకు చెందినవారు కొందరు భారత సరిహద్దును దాటివచ్చి కోతకు సిద్ధంగా ఉన్న వరిచేలను కోసుకొని వెళ్ళారు. వీరు సాహెబ్‌గంజ్‌లో ప్రవేశించి ఈ అకృత్యాన్ని చేశారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1959 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 తేదీవరకు

పెరటితోటల ప్రదర్శనం 1949 ఫిబ్రవరి 1, 2, 3 తేదీలు.

కాయగూరలు మరియు దాన్యపు పెంపకం పోటీలకు ఎంట్రీలు పంపుటకు తుది తేదీ 15-1-59.

మీ శృంగారవనముల (ఆర్నమెంటల్ గార్డెన్) పోటీకి సిద్ధంగా ఉంచండి. వీనికి ఎంట్రీలపంపు తుది తేదీ 25-1-59.

పశు ప్రదర్శన: 10, 11 జనవరి 1959.

సంక్రాంతి తగ్గింపు ధరల అమ్మకం

15-1-59 వరకే గలదు.

పట్టు చీరెలు చేనేత నూలు చీరెలపై

తగ్గింపు నూటికి $6^1/_4$ మొదలు $37^1/_2$ వరకు

త్వరపడి వినియోగించుకోండి.

బి. వెంకయ్య

(బెజుగం వెంకయ్య)

కింగ్స్‌వే సికింద్రాబాద్. ఫోన్: 6848.

Laxmi & Co.

ఆరోగ్య కేంద్రానికై 60 సెంట్లే భూమున్న చిన్నరైతు త్యాగం

పాలకొండ బ్లాకు ఉద్యోగుల నిరాహార దీక్షాఫలితం

శ్రీకాకుళం, జన 5

పాలకొండ బ్లాకుకు చెందిన గుత్తావిల్లి గ్రామంలోని 60 సెంట్లు భూమి మాత్రమే ఉన్న పేదరైతు అఖండ త్యాగంతోను బ్లాకు ఉద్యోగుల రెండు దినాల నిరాహార దీక్షాఫలితంగా ఆరోగ్య కేంద్రం ఏర్పడింది.

పాలకొండ బ్లాకు తాలూకు గుత్తావిల్లి గ్రామంలో ఆరోగ్య కేంద్రం పెట్టేందుకు అక్కడి ప్రజలు 6 మాసాల క్రితం విశాలాలిస్తానని వ్రాసియిచ్చారు. దరిమిలా వరదల మూలంగా మాట తప్పేరు. ఈ నెల 31 తేదీలోగా 2 ఎకరాల స్థలం రు 1000లు వగదు విరాళం ప్రభుత్వంవద్ద డిపాజిటు చేయకపోయిన ఆరోగ్య కేంద్రం పోతుంది.

అంచేత స్వభావంగా గ్రామస్తులకున్న ఉత్సాహం పునరుజ్జీవింపచేసి ఆ గ్రామంలో ఆరోగ్య కేంద్రం పెట్టేందుకు దీక్షవహించిన పాలకొండ బి—డి—ఓ—శ్రీ ఎ-యల్-యన్- రావు నిబ్బందితో సహా పైగ్రామం 26 తేదీన వెళ్ళి ఎంత కృషి చేసినా ఉద్దేశం నెరవేరకపోవడంతో తాను, తన నిబ్బందిపై విరాళం సమకూరే వర్యంతం 28 తేదీ ఉదయం నుండి ఆ గ్రామంలో నిరాహారదీక్ష చేస్తానని గ్రామంలో ప్రకటించి ఆ విధంగా చేశారు. 29 తేదీ సాయంత్రానికి సనపల రామచంద్రరావు 2 ఎకరాలు రు 1000లు గురుగుబిల్లి రాజారావు రు 1000లు, సనపల సూర్యనారాయణ రు 3000లు, బొడ్డేపల్లి మధుసూదనరావు రు3000, యివ్వగా మిగతా 2100లు పైడి సూర్యనారాయణ యను రైతు తనకున్న 60 సెంట్ల భూమీ అమ్మి వెంటనే 2000 చెల్లించి ఆరోగ్య కేంద్రం నిలిపాడు.

క్యూబా అధ్యక్షత

ఫిడెల్ కాస్ట్రోయే కాగలడా?

హవానా, జనవరి 5

క్యూబా శాశ్వతిక అధ్యక్షులు ఉరుగ్వేయా శాంటియాగోలో తన మంత్రిమండలికి నిన్న ప్రమాణస్వీకారాన్ని చేయించారు విప్లవ నాయకుడు ఫైడల్ కాస్ట్రోను పాయుధదళాల అధిపతిగా ప్రకటించాడు. ఐతే మున్ముందు కాస్ట్రోయే క్యూబా అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయని చెప్పబడుచున్నది.

సరోజినీదేవి ఆస్పత్రిలో నేత్ర వైద్య శిక్షణ కేంద్రం

కేంద్రంచే 7ం వేల గ్రాంటు

న్యూఢిల్లీ, జన 5

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యికపై మిగిలిన కాలంలో రిఫ్రాక్షనిస్టులు, ఆప్టిషియన్‌ల శిక్షణకోసం కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు ఆర్థిక సహాయం ఇవ్వడానికి నిశ్చయించింది.

ఈపథకం ప్రకారం ఈదిగువ పేర్కొన్న చోట్ల ఐదు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతాయి:

(1) గాంధీ నేత్రవైద్యశాల, అలీగఢ్, (2) ప్రభుత్వ ఆప్తాల్మిక్ ఆస్పత్రి మద్రాసు, (3) సరోజినీదేవి ఆస్పత్రి, హైదరాబాద్, (4) ప్రభుత్వఆప్తాల్మిక్ ఆస్పత్రి, త్రివేండ్రం, (5) సీతాపూర్ నేత్ర వైద్యశాల. సీతాపూర్.

ఒక్కొక్క కేంద్రానికి నాన్ రికరింగ్ ఖర్చు లక్ష, రికరింగ్ ఖర్చు ఏడాదికి రు. 16300 ఉంటుంది. ఇందులో వరుసన 75 శాతం, 50 శాతం కేంద్రం భరిస్తుంది.

1957-58 లో ఈ కేంద్రాల స్థాపనకై ఆంధ్రప్రదేశ్‌కు రు. 75 వేలు, యు-పి- కి రు. 76220 లు కేంద్రం యిచ్చింది.

.....

అస్బెస్టాస్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం తన ఆరురోజుల బైకాయింపు సమ్మెను ఉపసంహరించి 4 వ తేదీ నుండి పనిలో చేరవలసినదిగా కార్మికులకు ఆదేశించినది.

నేటిరాత్రి నేటిరాత్రి

సంగీతా వారి

ఇంటి గుట్టు

తా॥ సావిత్రి, ఎన్.టి.రామారావు రేలంగి, గుమ్మడి, రాజసులోచన

అమర్- చిల్కలగూడ.

సుందర్ - ఖమ్మం.

నాగేశ్వర్- కొత్తగూడెం.

రాధాకృష్ణ- మహబూబ్‌నగర్.

జి. ఆర్. టాకీస్- హన్మకొండ.

ఛ్రమియా విడుదల.

(Trupix)

విళంబి సం॥ మార్గశిర బ॥ ద్వాదశి రా 6-7 జనూ రా 6-57 వ రా 12-7 మొ 1 96 వరకు (శాలివాహన శకము: 16-10-1880) 1959 జనవరి 6 మంగళవారము.

ప్రత్యేకస్థానం గల కాంగ్రెసు

"పదేని ఒక రాజకీయ సిద్ధాంతమును ప్రజలకు అందించకపూర్వమే విశాల దృక్పథముతో సంఘసంస్కరణగావించిన మహా పురుషులచే ఈకాంగ్రెసుసంస్థ ఆరంభించ బడినది. అందువలన ప్రపంచములోని స్వాతంత్ర్య సంగ్రామచరిత్రలో దీనికొక ప్రత్యేక స్థాన మేర్పడి యున్నది. కనుకనే ఇదొక అద్భుతమైన వస్తువనక తప్పదు."

... వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 6

మంగళవారము

ఇండియా - ఘానాల ప్రకటన

రెండువారాలపాటు భారత దేశములో పర్యటన గావించిన ఘానా ప్రధాని స్వదేశానికి తిరిగి వెళ్ళనున్నారు. ఆయన మనదేశములో నున్న కాలమున భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూతో అనేక పర్యాయములు వివిధ విషయాలనుగూర్చి సమాలోచనలు గావించియున్నారు. ఈ సమాలోచనలస్వరూపమును తెలుసుకొనుటకు యీ ఉభయ ప్రధానులు గావించిన సమష్టిప్రకటన చక్కగా ఉపయుక్తమగుచున్నది. ఈ ప్రకటనపాఠము పత్రికలలో ప్రకటితమైనది.

ఘానా ప్రధానమంత్రి మన దేశములో అనేక సమావేశాలయందు ప్రసంగించి యున్నారు- ఈ ప్రసంగాలలో వారు వివిధ సమస్యలనుగూర్చి తమ అభిప్రాయాలను తెలిపి యున్నారు. ఉభయ ప్రధానమంత్రుల సమష్టి ప్రకటన వలనను, ఘానాప్రధాని గావించిన వివిధ ప్రసరిగాల వలన అనేక సమస్యలమీద, యీఉభయ దేశాలమధ్య ఏకాభిప్రాయము గలదని విశదమగుచున్నది భారతప్రభుత్వ విదేశాంగ విధానానికి, ఘానాప్రభుత్వ విదేశాంగ విధానానికి వ్యత్యాసము యేమియును లేదనికూడ వెల్లడి యగుచున్నది. వివిధ ప్రపంచ సమస్యల మీద ఇండియా ఘానా దేశాల అభిప్రాయాలు ఒకే విధముగా నున్నవని స్పష్టమగుచున్నది. ఈ సందర్భమున భారత దేశానికి ప్రత్యేకముగా సంబంధముగల ఒక విషయమునుగూర్చి ప్రస్తావించవలసి యున్నది. దక్షిణాఫ్రికాలో రంగు మరియు జాతివిద్వేషము ప్రబలి, భారతీయులు చాల హీనముగా చూడబడుచున్నారు. ఈ జాతి విద్వేషమును మరియు రంగు వివక్షణనుగూర్చి ఆఫ్రికా ఖండనివాసియైఆఫ్రికాలోని ఒక దేశానికి ప్రధాన మంత్రియైన ఘానా ప్రధాని అభిప్రాయాలు పూర్తిగా భారతదేశ అభిప్రాయాలను పోలియున్నవి. రంగు ద్వేషమునకు, జాతి వివక్షణకు ఘానా ప్రధాని ప్రబల వ్యతిరేకియను సత్యమును గమనించవలసియున్నది.

ఆఫ్రికాలో స్వాతంత్ర్యము కొరకు పోరాడుచున్న దేశాలు ఇంకను కలవు. ఈ పోరాటము సఫలమై యీ దేశాలు విదేశాల పరిపాలననుండి విముక్తి పొందవలెనను ఉభయ ప్రధానమంత్రుల ప్రకటన ఉద్ఘాటించుచున్నది. అయితే, యీస్వాతంత్ర్య సాధన నిర్మాణాత్మకముగాను, శాంతియుత పద్ధతులద్వారాను జరుగవలసి యుండునని యీ ప్రకటనలో తెలియజేయబడినది. ఈసంగతి ప్రత్యేకముగాగుర్తించవలసి యున్నది. ఘానా, మరియు గైనా దేశాల మధ్య సమైక్యత యేర్పడుట సమంజసముగా నుండగలదని యీప్రకటనలో ఆశించబడినది. ఇండియా నేపాలులవంటి పొరుగు దేశాలు ఘానాగైనాదేశాలు. ఈఉభయ దేశాల సమైక్యత సర్వవిధాల శోచనీయమై యున్నది.

భారత దేశమువలె ఘానా కూడ వెనుకబడిన ప్రాంతము. ఈ రెండుదేశాలు అభివృద్ధిచెందవలెననియు, యీఉభయదేశాల అభివృద్ధికి, ప్రపంచరాజ్యాల సంపూర్ణ సహకారము లభించవలెననియు ఘానా ప్రధాని తమప్రసంగాలలో ఆశించినారు. ఈ నాడు సైన్సు ప్రపంచకల్యాణానికి ఉపయోగపడుటకు బదులుగా మానవ సంహారానికి ఉపయోగపడుచున్నది. ఇది సరియైనపద్ధతి కాదని ఉభయ ప్రధాన మంత్రుల ప్రకటనలో నొక్కి చెప్పబడినది. ప్రపంచ రాజ్యాలు నిరాయుధీకరణ కొరకు కృషిగావించవలెననియు అందుకు తొలిమెట్టుగా అణు ఆయుధాల ప్రయోగాలను, ఉత్పత్తిని విరమించుకొనవలెననియు యీ ప్రకటనలో తెలియజేయబడినది. ఈ నాడు ప్రపంచములోనిఅనేక రాజ్యాలు ఇటువంటి అభిప్రాయాలనే కలిగి యున్నవి. కావున అగ్ర రాజ్యాలు అణుఆయుధాల ఉత్పత్తిని ప్రయోగాలనుతక్షణమే విరమించి, ప్రపంచ శాంతికి తోడ్పడుట మిక్కిలి అవసరము.

ప్రదర్శనల ప్రాధాన్యం

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ వివరణ

నాగపూర్, జన 5

బొంబాయిముఖ్యమంత్రి శ్రీవై. బి. చ్యవన్ కాంగ్రెసు మహాసభజరిగే అభయంకర్ నగర్‌కు చేరువగానున్న ప్రదేశంలో నిన్న ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ బొమ్మలతో కూడిన ప్రదర్శనం ప్రజలు విషయాలను బాగుగా అవగాహనం చేసుకోవడానికి దోహదంచేస్తుందన్నారు.

శ్రీ చ్యవన్ తన అనుభవాన్ని వివరిస్తూ బొంబాయి ముఖ్యమంత్రిగా తాను గడించిన అనుభవాన్ని వివరిస్తూ తన రాష్ట్రంలోని వివిధ పథకాలను గురించి తనకు బాగా తెలిసినా యిటీవల ఢిల్లీలో తాను ఇండియా 1958 ప్రదర్శనాన్ని చూసిన తర్వాత రాష్ట్రంలోని అభివృద్ధి కృషిపై ఇంకా మంచిఅభిప్రాయం ఏర్పడిందన్నారు.

ప్రణాళికా ప్రదర్శనం వలన దేశపురోగమనాన్ని ప్రజలు గ్రహించి సహజంగవదల అభివృద్ధికి సత్వరకృషి జరపడానికి అవకాశం లభిస్తుందని ఆయనన్నారు.

ఒక విదేశీ జర్నలిస్టుకు మహాత్మా గాంధీ యిచ్చిన ఇంటర్వ్యూను ప్రస్తావించి అతడాది గ్రామీణప్రజలు ఆయనపై ఉంచిన విశ్వాసం ఆయనకు చాల ఉత్సాహకరంగా ఉందేదన్నారు. అట్టి విశ్వాసాన్ని ప్రజలలో కలిగించి,వివిధ అభివృద్ధి పథకాల ప్రాధాన్యమును వారు అవగాహనం చేసుకోనేటట్లు చూడాలి. పంచవర్ష ప్రణాళికా ప్రదర్శనం ద్వారానే అది సాధ్యమవుతుంది.

కేంద్ర ప్రభుత్వం గాక పంజాబ్, రాజస్థాన్ మధ్యప్రదేశ్, బొంబాయి అనే నాలుగు రాష్ట్రాలే తమ ప్రదర్శనం యూనిట్లను నెలకొల్పినవి-

64వ కాంగ్రెసు మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి గోపీబాయి కన్నంవార్ ముఖ్య మంత్రికి స్వాగతం చెప్పింది.

.....

అభయంకర్ నగరం

కాంగ్రెసు మహాసభ అనంతరం గృహవసతికి వినియోగం

నాగపూర్, జన 5

కాంగ్రెసు మహాసభ జరిగే అభయంకర్‌నగర్ ఆకర్షకమైన అలంకారాలతో సర్వాంగ సుందరంగా తయారయింది. 450 ఎకరాల భూమిలో చక్కని లైట్లతో యీ ఏర్పాట్లను చేశారు. సుమారు 4000 మంది ప్రతినిధులకు, వేలాది ప్రేక్షకులకు సరిపోయేటట్లు కాంగ్రెస్‌నగర్ నిర్మించబడింది

ఖాదీగ్రామ పరిశ్రమల ప్రదర్శనంలో సుమారు 500 స్టాల్సున్నవి. వాటన్నిటినీ చూడడానికి రెండు గంటలు పడుతుంది. అసలుఒకగంటచూడాలనుకొన్న బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశకు అన్నీ చూడకేసరికి రెండు గంటలు పట్టింది.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ విలేఖరులతో ముచ్చటిస్తూ ఎ-బి-సి-ని కార్యాలయం గత వారంలో ప్రకటించిన కాంగ్రెసు మహాసభ కార్యక్రమంలో మార్పేమీ లేదన్నారు-

కాంగ్రెసు మహాసభ అనంతరం మంచినీటి పైపులతో, ఎలక్ట్రిసిటీ, భూగర్భ డ్రెయినేజి ఏర్పాటు చేయబడిన అభయంకర్ నగర్ పెరుగుతున్న నాగపూర్ నగరానికి గృహవసతి పథకంగా వినియోగించబడును.

మికాయనుతో చర్చలకు ఐక్ అంగీకారం

వాషింగ్‌టన్, జనవరి 5

వైటుహౌస్‌కు ఇంటర్వ్యూ కొరకు యింకా తెలుపకున్నా ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న సోవియటు ఉపప్రధాని మికాయన్‌ను కలుసుకోడానికి ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ సంతోషంగా అంగీకరిస్తారని అమెరికా విదేశాంగశాఖ ఉద్యోగులు నేడు వివరించారు.

సోవియటు నాయకుడు అమెరికాలో 10 రోజులపాటు పర్యటించి వాషింగ్‌టన్‌కు తిరిగివచ్చేవరకూ ఐక్ మికాయన్ సమావేశం వాయిదా పడవచ్చు.

మికాయన్ నిన్న విమానం నుండి దిగగానే తాను రష్యా ప్రజల శాంతి, స్నేహ సందేశాన్ని అమెరికాప్రజలకు అందజేస్తున్నానని విలేఖరులతో అన్నారు-

.....

పత్రికా రచనలో శిక్షణ కోర్సు

విజయవాడ, జన 5

"వాహిని"పత్రిక యాజమాన్యాన డిసెంబరు 19 వ ప్రారంభమైన పత్రికా రచనలో శిక్షణ తరగతులు 31 వ తేదీతో సమాప్తమైనాయి. మొత్తం 16మంది విద్యార్థులు తర్ఫీదుపొందారు శిక్షణాలయానికి ప్రధానాచార్యులుగా "వాహిని" ఎడిటర్ శ్రీ జి- ఉమామహేశ్వర రావు వ్యవహరించారు. వివిధాంశాలపై ఆచార్యరంగా పి- రాజగోపాలనాయుడు (ఎం—ఎల్ ఏ), ఆంధ్రదేశ్ గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణము, డాక్టర్ వి.యస్, చలపతిరావు పి-కె-శివప్రకాశం, తుర్లపాటికుటుంబరావు ప్రభృతులు ఉపన్యసించారు. 26 వ తేదీ జరిగిన స్నాతకోత్సవ సభలో ఆచార్యరంగా విద్యార్థులకు ప్రమాణపత్రాలను బహూకరించారు. ప్రింటింగ్, సాంకేతిక విషయాలను శ్రీ రామకృష్ణాప్రింటింగువర్క్సులో మేనేజరు శ్రీ యం. రత్తయ్య విద్యార్థులకు ఎరుకపరిచారు.

నేతాజీ ఉనికిని గూర్చి పరిశీలన

దక్షిణాశియా రాజ్యాలకు ఫార్వర్డ్‌బ్లాక్ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, జనవరి 5

నేతాజీ జన్మదినోత్సవమగు జనవరి 23 నాడు చరిత్రాత్మకమైన ఎర్రకోట ఎదురుగా సుభాష్‌బోస్ విగ్రహాన్ని స్థాపించాల్సిందిగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కేంద్రకమిటీ నిన్నడిమాండు చేసింది. ఆ రోజున సెలవు ప్రకటించాలనికూడా కోరబడింది.

ఈ డిమాండుపై ప్రజల సంతకాలను భారీయెత్తున సేకరింపజేయాలని పార్టీ యూనిట్లకు ఆదేశాలు పంపబడ్డాయి.

నేతాజీఆనుపానులు ఎక్కడఉన్నదీ తెలిసికొని రావడానికై దక్షిణాశియా రాజ్యాలకు ఒకప్రతినిధి వర్గాన్నిపంపాలని ఫార్వర్డ్ బ్లాక్ కేంద్రకమిటీ నిశ్చయించింది. ఈ ప్రతినిధి వర్గానికి తగు సౌకర్యాలు కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

పాకిస్తాన్‌తో సరిహద్దులు మార్చుకోడానికి ఒప్పందం చేసుకొనే హక్కు ప్రధానికి లేదని ఒక తీర్మానం చేయబడింది.

.....

ప్రజా స్వామ్యంలో సైన్యం బాధ్యత

ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరించవలసి ఉండగలదని శ్రీ పంత్

కొత్తఢిల్లీ, జనవరి 5

ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికంగా సైన్యం వ్యవహరించాల్సి ఉంటుందని ఐతే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరించాలనే అంశాన్ని సాయుధ దళాలు విస్మరించరాదని కేంద్రహోం మంత్రి పండితగోవిందవల్లభపంత్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్టిట్యూటులో ఏర్పాటుచేయబడిన ఒకవిద్యార్థి గోష్ఠిలో ప్రసంగిస్తూ కేంద్ర హోం మంత్రి ప్రజలో పరస్పర విశ్వాసం శాంతి భద్రతలుఉన్నచో సాయుధ దళాల బాధ్యతలు చాలావరకు తగ్గగలవని వ్యూహం ప్రజలు సైన్యం పరస్పరం సంబంధంలేక ఉండేవిశాని నేడు వీని మధ్య గీతగీచి వేరుచేసి చెప్పడానికి వీలులేదన్నారు.

వ్యవసాయోత్పత్తిని అధికంచేసే ఉద్యమం

జనవరి 30న దేశవ్యాప్తంగా రెండో 'పదయాత్ర' జరపాలని కాంగ్రెసు నిర్ణయం

న్యూఢిల్లీ, జన 5

వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి దేశ వ్యాపిత ఉద్యమాన్ని మృతవీరుల స్మారక దినం అయిన జనవరి 30న కాంగ్రెసుపార్టీ ప్రారంభిస్తుందని తెలుస్తున్నది.

ఆ రోజున ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, ఆ రోజున వారి వారికికేటాయించబడిన మండలిలలో రెండో "పదయాత్ర"ను జరిపి వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికిగానురైతులలో ఉత్సాహాన్ని కల్గిస్తారు.

ఇటీవల శ్రీ ఢేబర్, శ్రీ ఎ. పి. జైన్: శ్రీ ఎస్—కె దే. శ్రీ శాకత్ మల్ జైన్, డా॥ రామ సుభాగ్‌సింగ్ సమావేశమై ఆ వారంలో అమలు జరపవలసిన కార్యక్రమంపై చర్చ జరిపారు.

పి. సి. సి. అధ్యక్షుల సమావేశం

నాగపూర్‌లో ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఎం—పిలలయజన్ కమిటీ, 400 మంది మండల్ కాంగ్రెసు అధ్యక్షులు సమావేశమై యీ అంశంపై మళ్లీ చర్చిస్తారు.

కాంగ్రెసుకు మూలాధారమైన మండల్ కాంగ్రెసు కమిటీలను బలపరిచే పద్ధతులనుగూర్చి జనవరి 6 నుండి ప్రారంభమయ్యేనాగపూర్ కాంగ్రెసు మహాసభలో చర్చించడం జరుగుతుంది.

దేశమంతటా 18000 మండల్ కాంగ్రెసు కమిటీలున్నవి.

గాంధీజయంతి ఉత్సవాల సందర్భంలో గత అక్టోబర్‌లో ప్రథమ పదయాత్ర జరిగింది. ఆ యాత్ర చాల జయప్రదం అయిందనీ, ప్రతి ఏటా నాల్గు "యాత్రలు" జరగాలనికాంగ్రెసు వర్కింగ్ కమిటీ అభిప్రాయపడింది. (టి—ఐ)

భద్రాద్రి దేవాలయం ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు

ఇన్నాళ్లకు లభించిన విషయం

హైదరాబాద్, జనవరి 5

భద్రాచలం దేవాలయానికిచెందిన ఉద్యోగులు వందమందికి యీయేడాది జనవరి 1 నాడే జీతాలందాయి. ఇది ఆఉద్యోగులకు ప్రధాన చారిత్రక దినమనిపించింది.

రామదాసు కాలం తర్వాత యీ నాటివరకూ భద్రాద్రి రామాలయోద్యోగులకు ఒకటవ తేదీన జీతాలందినది లేదు.

.....

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేటు సభ్యుడుగా రాజీనామా యిచ్చిన శ్రీ ఆర్. నాదమునిరెడ్డి స్థానే చిత్తూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె— సుబ్బరామయ్య సెనేట్‌చే ఎన్నుకోబడినారు.

"పరిశ్రమలు, సహకార శాఖలమధ్య చిన్న పరిశ్రమల మనుగడ దుస్తరంగా ఉంది"

దంపుడు బియ్యం పరిశ్రమాలయాన్ని ప్రారంభిస్తూ ఖాదీబోర్డు తెలంగాణ సభ్యుని విమర్శ

[మా విలేఖరి]

వరంగల్, జనవరి 5

"నిరుద్యోగం, దారిద్ర్యం ఈ రెండు శత్రువులనూ పారద్రోలుటకు చేతిపరిశ్రమలు సహాయకారిగా వుండగలవు. ప్రభుత్వం చేతిపరిశ్రమల పునరుద్ధరణకుగాను లక్షలాది రూపాయిలను ఖర్చుపెట్టుతున్నది. అయితే ఒకవైపు చేతిపరిశ్రమలను ప్రోత్సహిస్తూ మరొకవైపు మిల్లులనూ కొత్తయంత్రాలనూ స్థాపింప జేస్తుండటంవల్ల మిల్లుల ఉత్పత్తి పెరుగుతూ చేతిపరిశ్రమలకు పోటీగా నిలుస్తున్నది. ప్రభుత్వం చూపుచున్న ఈ ద్వంద్వవైఖరి మనల్ని ఎటువైపు తీసుకవెళ్ళుతుందో ఊహించడం కష్టంగా ఉంది" అని శ్రీ యస్-యల్- శాస్త్రి (ఖాదీ బోర్డు తెలంగాణా మెంబరు) ఇచటి సర్వేశ్వర దంపుడు బియ్యం పరిశ్రమాలయ ప్రారంభోత్సవ సమావేశములో అన్నారు. ఈసమావేశానికి శ్రీ కె. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా అసిస్టెంటు పరిశ్రమల శాఖాధికారి శ్రీ జయచంద్రుడు "దంపుడు"తో ప్రారంభోత్సవం కావించబడింది.

ప్రారంభోత్సవానికి ముందు శ్రీ సర్వేశ్వర దంపుడు బియ్యపు సంఘ కార్యదర్శి శ్రీ డి— వెంకటయ్యగుప్త ప్రసంగించారు.

వరంగల్లు వ్యాపార కేంద్రం. జిల్లాలో పండే కిచిడిబియ్యం చాచావు 40-50 సంవత్సరాలకుపైగా "బొంబాయి". "ఢిల్లీ" నగరాలేగాక భారత దేశంలోని ముఖ్యపట్టణాలకు కూడా ఎగుమతిఅయి మన్నలనందినవి. ప్రస్తుతం "తోసల్" కారణంగా ఎగుమతులు నిల్పివేయబడినవి. ఈ నగరంలో బియ్యం గిర్నీలు దాదాపు 40వున్నవి. నూరునుండి 600 బస్తాలవరకు ఒక్కొక్కగిర్నీలో వడ్లను బియ్యంగాతయారు చేస్తారు. అంటే దాదాపు ప్రతిరోజు 6 వేల బస్తాల బియ్యం ఉత్పత్తి చేస్తున్నారన్నమాట గత సంవత్సరం వరంగల్ మార్కెటుకు 1,82,798 పల్లాలు అనగా 2,74,198 బస్తాల ధాన్యం వచ్చింది. అయితే ఈ సంవత్సరం ఉప్పుడు బియ్యం గిర్నీలు అధికం అయినందువలన, వంట అధికంగా వున్నందువలన గత సంవత్సరంకంటె ఒకటిన్నర లక్షలబస్తాలధాన్యం అధికంగా రావచ్చు.

ఈ స్థితిలో మిల్లులకంటె దంపుడు బియ్యం పరిశ్రమలద్వారా ప్రజలకు, దేశానికి ఎంతో మేలు చేకూరుతుందనే దే తమ సంఘాశయమని శ్రీ డి— వెంకటయ్యగుప్త అన్నారు. వీటిని స్థాపించుటద్వారా వందలాది ప్రజలకు ముఖ్యంగా స్త్రీలకు వృత్తిచూపటం, శరీరమున కవసరమయ్యే విటమినులు, బియ్యంద్వారా ప్రజలుపొందడంజరుగగలదు వందబస్తాలుబియ్యం మిల్లులో తయారు కావటానికి 10 మందిచాలు, అదే ఈ పరిశ్రమకు 500 మంది అవసరం వుంటారు. అంటేఇ490 మందికి మనం ఈ పరిశ్రమద్వారా ఉద్యోగాల్ని కల్పించామన్నమాట అయితే దీన్ని ఉద్ధరించటంలో ప్రజలూ, ప్రభుత్వం తగు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన కోరారు.

ప్రభుత్వం చేతి పరిశ్రమల నభివృద్ధి ఆవశ్యకత గుర్తించిన ప్రభుత్వంఐదుకోటి రూపాయలను జిల్లాలో 14 పరిశ్రమలపై ఖర్చుపెట్టటానికి నిశ్చయించిందనీ ఇందులో దంపుడు బియ్యం పరిశ్రమ కూడా ఒకటి అనీ శ్రీ జయచంద్రుడు తెలిపారు. ఈ జిల్లాలో ములుగు, జాకారం, మహబూబాబాదు, రంగశాయిపేట మొదలగు ప్రదేశాల్లో ఇంతకుక్రితమే ప్రభుత్వం దంపుడు బియ్యం పరిశ్రమాలయాలకు సహాయం చేస్తున్నది.

వ్యవసాయ తరుణంలో వ్యవసాయంచేస్తూ తీరుబాటుకాలంలో గ్రామీణులు దంపుడువృత్తిని స్వీకరించిడబ్బును ఆదాచేసుకొంటూ శరీరారోగ్యాలను వృద్ధిచేసుకోవచ్చునని శ్రీ ఎస్-ఎల్-శాస్త్రి ప్రస్తావించారు. "ప్రభుత్వాధ్యక్షాన కామర్స్ - ఇండస్ట్రీస్, ఒకశాఖగా కోఆపరేటివ్ ఉద్యమం మరోశాఖగా విభజించబడి వున్న వి. వీరి బాధ్యతలు ఒకటే అయినా ఒక శాఖవారు పురోగమనానికి పూనుకుంటే మరొక శాఖవారు తిరోగమిస్తుండటం జరుగుతున్నది. పైగా నిర్మాణ కార్యక్రమాలకు అడ్డువస్తుంటారు. ఏవో సాంకేతిక చిక్కులను ఎత్తిచూపుతారు. ఈ ఇరువురి మధ్యా ప్రజలు, చిన్న పరిశ్రమలు నలిగిపోతున్నారు. ఆఫీసుల్లో జాప్యం విపరీతంగా వుంది. ఈ స్థితిలో కార్యకర్తలు ముందుకు రావటంలేదు. సంఘాలను స్థాపించే ఉద్యమాలు రావటంలేదు. దేశంలో కుటీర పరిశ్రమల ఉద్ధరణకు తగినన్ని సంఘాలులేవు. ఉన్న సంఘాల నిర్వహణలో ప్రభుత్వశాఖల సహకారంలేదని కూడా శ్రీ శాస్త్రి అన్నారు.

ఈ దంపుడు బియ్యం పరిశ్రమాలయంలో రోజుకు 50బస్తాలైనా బియ్యం ఉత్పత్తి కావాలనీ బోర్డుపక్షాన 50 వేలు గ్రాంటుగా ఇప్పించటానికిప్రయత్నం చేస్తానని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

శ్రీ కె. ఆర్. ధక్కర్ (ఇన్‌స్పెక్టర్-దంపుడు బియ్యం పరిశ్రమ ఎ-ఐ-కె అండ్ వి. ఐ. కమీషన్ హైదరాబాద్)కూడా మాట్లాడారు.

సంఘ అధ్యక్షులు శ్రీ నాగబండి రంగనాయకులు అతిథులకు ధన్యవాదాలర్పించారు.

.....

తొర్మామిడి గ్రామంలో గ్రామనాయకుల శిక్షణ కేంద్రం

హైదరాబాదు, డిసెం 5

కాండూరు బ్లాక్ ఉద్యోగులుడిసెంబర్ 27నుండి 29వరకూ తొర్మామిడి గ్రామంలో గ్రామనాయకుల శిక్షణశిబిరాన్ని నిర్వహించారు-

ఆ గ్రామం కాండూరుకు 28 మైళ్ళ దూరంలో ఉంది- అక్కడ చెరకు ఎక్కువగా పండు కుంది కాని రవాణా సౌకర్యాలు లేవు.

ప్రముఖ వైద్య శ్రీ ఎస్. గోపాల రెడ్డి ఆ శిబిరాన్ని ప్రారంభించారు. కాండూరు బి—డి—ఓ— శ్రీ సి- వేదాంతము ఈ ప్రత్యేక శిబిరాల నిర్వహణలోని ఆశయాన్ని వివరించారు.

ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, ఎస్.ఇ.ఓ. శ్రీ సి-వి- రామిరెడ్డి ప్రభృతులు వివిధాంశాలపై ప్రసంగించారు.

ఎరువులు, విత్తనాలతో ఒకప్రదర్శనము ఏర్పాటుచేయబడింది. ఆటలు, సాంస్కృతిక ప్రదర్శనలు కూడ జరిగినవి.

ఎస్-ఇ-ఓ- కుమారి కె- విమల పిల్లలకు పాలు, పీదలకు గోధుమ, బియ్యం పంచినది.

డిసెంబర్ 28 వ తేదీరాత్రి హరిజన వాడలో ఒక బహిరంగసభ జరిగినది. అస్పృశ్యతా నివారణను గూర్చి ప్రసంగాలు చేయబడినవి.

తమ తమ గ్రామాలకు వెళ్ళుక ఏమిచేయాలో శిక్షణలో వారికితెలియ జెప్పడం జరిగింది. (ఎ.ఎస్-ఎస్)

.....

ఏడెన్ ఎన్నికలలో 12 గురు మితవాదుల ఎన్నిక

మొత్తం ఓటర్లలో మూడోవంతు మంది ఓటుచేశారు

ఏడెన్, జన 5

కొత్తగా ఏర్పడిన ఏడెన్ శాసన మండలికి 12మంది మితవాదులు ఎన్నుకోబడినారు. ఓటర్లలో మూడోవంతు మంది ఓటుచేశారు.

కైరో మరియు యెమెన్ రేడియోలు అరబ్ జాతీయతను బలపరిచేవారు ఈఎన్నికల్ని బాయ్‌కాట్‌చేయాలని విజ్ఞప్తి చేసినవి. ఓటర్లలో చాలామంది సోమాలి మరియు భారతీయులు.

ఏడెన్ ఎన్నికలు పూర్తిగా విఫలమయినవని దక్షిణ అరేబియా లీగ్ పేర్కొన్నది. ఏడెన్ ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో చేరాలని యీ లీగ్ ఆశయం.

భారత దేశంలో నియంతృత్వస్థాపన

ఎవరైనా అందుకు ప్రయత్నిస్తే తీవ్రవిచారానికి గురికాక తప్పదని కృష్ణమీనన్

న్యూఢిల్లీ, జన 4

రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్నయిక్కడ ఢిల్లీ పౌరుల ఫోరంలో ప్రసంగిస్తూ భారతదేశం సైనికనియంతృత్వం లోపడే అవకాశం ఏమీ లేదన్నారు.

భారత ప్రజలు నియంతృత్వాన్ని వరించడానికి కారణమయ్యే ప్రత్యేక అంశాలు ఏమీలేవనీ, ఎవరైనాసైనిక నియంతృత్వ స్థాపనకు ప్రయత్నిస్తే తరువాత తీవ్రంగా విచారించవలసి వస్తుందనీ ఆయనన్నారు.

మన పార్లమెంటరీ సంస్థలు సక్రమంగా ఉన్నవనీ, సైనిక దళం ప్రజా వ్యవహారాల్ని అర్థం చేసుకోగల తెలివిని కలిగిఉన్

అద్భుతమైన 6 వ సంయుక్త వారము

జయంతీ వారి

పెళ్లినాటి ప్రమాణాలు



నటవర్గము:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, యస్. వి. రంగారావు, రమణారెడ్డి.

దీపక్ మహల్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-0 & 9-15 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

మహత్తరమైన 8 వ వారము

Cecil B. DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-30 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

గోల్డెన్‌ముపీస్ వారి అద్భుత చిత్రం

"టాక్సి 555"

తా॥ ప్రదీప్‌కుమార్, షకీలా, మహిపాల్, అజ్రా, (మదర్ ఇండియా ఖ్యాతి) లలితాపవార్, సుందర్, మారుతి.

దర్శకుడు: లేఖ్‌రాజ్ బాఖ్రి.
సంగీతం: సర్దార్ మాలిక్.

అశోక్ - హయిద్రాబాదు.

(Trupix) విజయా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

శరత్ ఫిలిమ్స్

* పులి చేసిన పెళ్లి *

[తెలుగు]

తా॥ రాగిణి, పంకజవల్లి, సత్యం.

చిత్రా రహత్
సికింద్రాబాద్. హైద్రాబాద్.

నేడు 2 ఆటలు:- 6-0, 9-30 గం॥

లక్ష్మి- వరంగల్. మరియు అశోక్- నిజామాబాద్.

(Cima) (పూర్ణా విడుదల)

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, జనవరి 7

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా. 7-15 మాలతీ పద్మనాభరావు, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం. వా. 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-00 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి రిలే) 1-30 లయ చిత్రం (ఎ-రి), చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై, బృందము, 1-45 విరామ సంగీతము (భ). 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ వాద్య సంగీతము. 2-10 ఉ-వా, 2-20 సితార్ నిలయ విద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రేమ్‌చంద్ రూపకము (ఉర్దూ) రచన: అమ్‌ఫర్ హుస్సేన్ స్వీయకవిత (ఉర్దూ) రవీన్ సిద్దికీ సాఖర్ నిజామీ, 7-00 తె-వా, 7-15 "ఆదాన్ ప్రదాన్" హిందీలో కార్యక్రమము ప్రాదేశిక్ వాఙ్మయ సౌరభ్ : కవిబ్రహ్మ తిక్కన ప్రసంగము, 7-30 మతోద్ధారకులు: శంకర ప్రసంగము (మద్రాస్ నుండి రిలే), 7-40 విరామ సంగీతము (రి), 7-45 క్రీడానమీక్ష సుగమ్ సంగీత్ (మద్రాసు నుండి రిలే), 8-00 పరువుపోయె నేని నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి జాతీయ ప్రసంగ కార్యక్రమం రిలే, 8-50 సుగమ్ సంగీత్ (ఎ-రి), శాంతా సక్సేనా, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మాలతీ పద్మనాభరావు, 10-00 బొంబాయ్ నుండి రిలే, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9120 కిలోసై)

మ॥ 12-20 హైదరాబాద్ ఎ వలె, 1-00 హైదరాబాదు ఎ వలె, 2-10 నాదస్వరం (రి), తిరువెంగాడు సుబ్రహ్మణ్య పిళ్ళై, 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? రైతు కథలు హరిజనుల పాటలు గ్రామకచేరీ ప్రసంగము, రామాయణ పఠనము : యుద్ధకాండము, ప్రాథమికుల కథలు వికాస తరంగాలు ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, పురాణ కాలక్షేపం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాదు ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని: త్యాగరాజ సంకీర్తనలు. 7-00 తె-వా. 7-15 మాలతీ పద్మనాభరావు, (హైదరాబాద్ నుండి రిలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్ 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 బృందగానము (ఎ-రి), 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మతోద్ధారకులు : శంకర ప్రసంగము (మద్రాస్ నుండి రిలే), 7.40 ఫిల్మ్ సంగీతము (రి), 8-00 పరువుపోయెనేని నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 (ఢిల్లీనుండి రిలే). 8-50 ద్వారం వెంకటస్వామి నాయుడు : వయొలిన్ (రి), 9-00 అం-వా, 9-15 ఎ-ఐ-ఆర్ - వాద్యబృందము : పల్లవి గోపాలయ్య కీర్తనలు, 9-30 సిహెచ్. కృష్ణమూర్తి, 10-00 షేక్ హుస్సేన్ సాహెబ్ : క్లారినెట్, 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

భారతీయసాహిత్యకార్ పరిషత్తు

న్యూఢిల్లీ, జన 5

భారతీయ సాహిత్య కార్ పరిషత్తు అధ్యక్షుడుగా నిన్న రవాణామంత్రి శ్రీ ఎస్-కె- పాటిల్ ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎస్. జి. రంగా. చౌధరీ బ్రహ్మప్రకాశ్, కలాల్ భాయ్ కోఠారీ, అక్షయ కుమార్ జైన్, అబ్బురాయ్ శాస్త్రి, మహాదిన్ భగేరియా, శ్రీమతి మన్ మోహినీ సెగల్, నరసింహారావులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ శ్యామ సుందర ఉపాధ్యాయ, సహాయ కార్యదర్శులుగా మాధవ, రాంకుమార్, ఎస్-కె- మూర్తి ఎన్నికయ్యారు.

—...

మద్రాసు వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్, ఉస్మాన్‌గంజ్ హైద్రాబాదు

ఫోన్ 4412.

హైద్రాబాదు, జనవరి 5

120 శేర్లు. వల్లా ఒక్కంటికి		
కొడ్డుబియ్యం	48-0-0	49-8-0
సెంబర్లు కొ॥	51-0-0	53-0-0
సాంబర్లు పా॥	66-0-0	66-0-0
కొత్తసాంబార్లు	53-12-0	54-8-0
మూకలు	32-0-0	36-0-0
వరంగల్ సాం॥పా	66-0-0	78-0-0
కందులుపెద్దవి కొ॥	62-8-0	68-8-0
కందులుచిన్నవి కొ॥	57-0-0	59-8-0
మినుములు	51-0-0	54-8-0
సెనగలు	70-0-0	72-0-0
తెల్లం	36-0-0	45-0-0
పెసర్లు కొ॥	60-0-0	62-0-0
తెల్లజొన్నలు	31-0-0	41-0-0
పచ్చజొన్నలు	30-0-0	32-0-0
మిరపకాయలు	186-0-0	195-0-0
పసుపు	40-0-0	50-0-0
వుల్లిగడ్డ కొ॥	20-0-0	22-0-0
చింతపండు కొ॥	60-0-0	68-0-0
నల్లవులువలు	36-0-0	30-0-0
తెల్లనువ్వులు	34-0-0	35-0-0
పద్దలు	38-0-0	40-0-0
బోధన్ చక్కెర (సం॥ 1 కి)		110-0-0
పెద్దకందిపప్పు	91-0-0	94-0-0
చిన్నకందిపప్పు	85-0-0	88-0-0
సెనగపప్పు	84-0-0	88-0-0
పెసరపప్పు	87-0-0	88-0-0
మినుపపప్పు	69-0-0	71-0-0
లంకపిండి	74-0-0	75-0-0
ఆముదాలు	54-0-0	55-2-0
ఇలాయితికాయ	50-0-0	52-0-0
యెర్రనువ్వులు		92-0-0
యెర్ర బొబ్బర్లు	50-0-0	51-0-0

12 శేర్ల మణుగు		
అల్లం	3-8-0	4-0-0
పొట్లిగడ్డ	11-0-0	13-0-0
పల్కు నూనె		14-10-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పడవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైద్రాబాదు, జనవరి 5

బంగారం	114-8-0
ఆశోక్ ఫీపులు	115-0-0
సవరసు	78-12-0
వెండి 100 తు.	192-0-0
చిల్లర తు 1 కి	1-15-0

అమెరికన్ సంగీత స్వరకారుని సమ్మానం

కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామ కృష్ణరావుగారి ప్రశంస

మద్రాసు, జనవరి 5

మద్రాసు మ్యూజిక్ అకాడమీ సదస్సులో, ప్రఖ్యాత అమెరికన్ సంగీత విద్వాంసుడు డాక్టర్ హెన్రీ కోవెలును, కేరళ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావు మిక్కిలి శ్లాఘించారు తన 13 వ సింఫోనీ(మద్రాస్)ని కోవెల్ ఈ అకాడమీకి అంకితం చేశారు.

ఈసంగీత స్వరకల్పవల్లి "మద్రాసు సింఫోనీ" కోవెల్ దూరదృష్టితో చేసిన ప్రయత్నమని ప్రశంసిస్తూ శ్రీ రామకృష్ణరావు "అమెరికా ఇండియాల మధ్య అభివృద్ధి చెందే సాంస్కృతిక, వైజ్ఞానిక సహకారానికి ఇది నాంది ప్రస్తావన లాంటిది" అని అన్నారు అకాడమీ వివిధ సంగీత రీతుల వ్యత్యాసాలను విశదీకరించే ఒక పరిశోధనా విభాగాన్ని ప్రారంభించవలసిందిగా ఆయన అకాడమీ వారిని కోరారు.

సంగీతకులను, స్వర రచయితలను గౌరవించి వారికి బిరుదులు వగైరా బహూకరించే నిమిత్తం మద్రాసు పి ఎస్. హైస్కూలులో ఈ సదస్సు జనవరి 1 న ఏర్పాటుచేశారు పాల్గొన్న వారిలో "సంగీత కళానిధి" బిరుదు ప్రసాదింపబడిన విద్వాన్ జి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం కూడా ఉన్నారు.

మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం పబ్లిక్ ఎఫెయిర్స్ ఆఫీసర్ శ్రీజాన్ విగిన్ ఈ మద్రాస్ సింఫోని పూర్తి స్వరావళిని డాక్టర్ కోవెల్ తరపున అకాడమికి సమర్పించారు.

సమకాలీన అమెరికన్ సంగీత విద్వాంసులలో అనన్య సామాన్య ప్రతిభాశాలి డాక్టర్ కోవెల్.

1956 లో వివిధ సంగీత రీతులలో పరిశోధనలు చేస్తూ కోవెల్ దంపతులు ఆసియాలో విస్తారంగా పర్యటించారు ఆ డిసెంబరు నెలలో వారు మద్రాస్ సందర్శించి అకాడమీ జరిపిన సంగీత సమావేశాలలోనూ ఉత్సవంలోనూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీమతి కోవెల్ కూడా ప్రఖ్యాత గాన కళా కోవిదురాలే.

నిజానికి డాక్టర్ కోవెల్ ఈస్వరావళి రచన ఆయన మద్రాసులో ఉన్నప్పుడే ప్రారంభించారు. దానిని 1958 ప్రారంభంలో న్యూయార్క్ లో పూర్తిచేశారు.

భారతదేశ శాస్త్రీయ సంగీతం, అందులోనూ కర్ణాటక సంగీతంనుంచి అవిర్భవించిన పాశ్చాత్య సంగీత స్వర రచనే మద్రాస్ సింఫోనీ, తాత్విక ప్రేమ విజ్ఞానం వివరించే కొన్ని రాగ కాలాలతో అదిరచింపబడినది-

యునెస్కో ఆధ్వర్యాన ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న డాక్టర్ రోజెరెన్సా కూడా ఈసందర్భములో ప్రసగించారు- ఈయన కెనడా దేశస్థుడు.

పన్నెండు రోజులపాటు జరిగిన అకాడిమీసమావేశపు చివరిరోజున జరిగిన ఈ సదస్సుకు ఎంతోమంది సంగీత విద్వాంసులు, రసికులు వచ్చారు.

...—

మంత్రి శ్రీ సంజీవయ్య వద్దకు ప్రదేశ్ రజక సంఘం

రాయబారం

తెనాలి, జన 5

ఆంధ్రప్రదేశ్ స్థానికస్వపరిపాలన శాఖామంత్రి శ్రీ డి- సంజీవయ్యను మునిసిపల్ రహదారిబంగళాలో ఆంధ్ర ప్రదేశ్ రజకసంఘాధ్యక్షులు శ్రీ పెనుమాక శ్రీరాములు, కార్యదర్శి శ్రీ మునిపల్లె వీరయ్య, తెనాలి పట్టణరజక సంఘాధ్యక్షులు శ్రీ నాగళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ మునిపల్లె రామారావు, సహాయ కార్యదర్శి శ్రీ కొండేటి సాంబశివరావులుకలుసుకొని రజకవృత్తి చేయుటకు చెరువులు కేటాయించి ఆచెరువులలో చేపలుపట్టుకొను అధికారము రజక సంఘాకివ్వాలనీ బట్టలు ఆరవేసుకొనుటకు స్థలమును ప్రత్యేకించి ఆరినబట్టలను గాలి, వాన, దుమారములనుండి రక్షించుకొనుటకు పెద్దులువేయించాలనీ, పట్టణములలో దోభీ ఖానాలు కట్టించాలనీ, బట్టసోడా ధరల పెరుగుదలను అరికట్టి చౌకగా అమ్మించాలనీ, మెడ్యూలు జాతులకిచ్చు సౌకర్యాలన్నీ రజకులకు కూడా ఇవ్వాలనీ, సాంఘిక సంక్షేమ సలహాసంఘములో ఆంధ్రప్రదేశ్ రజక సంఘమునకు కూడా ప్రాతినిధ్యము యివ్వాలనీ కోరారు.

.....

ముదిమాణిక్యం ఆరోగ్య కేంద్రం

అందోలు, జన 5

అందోలు తాలూకా ముదిమాణిక్యము గ్రామములో ఆరోగ్యకేంద్రం స్థాపనకుగాను పదివేల రూపాయలు మెదక్ జిల్లా ప్లానింగు ఆఫీసరుచే కేటాయించబడినవి.

ముదిమాణిక్యం గ్రామ కరణము శ్రీ శంకర్ రావు 7 ఎకరములభూమిని ఆరోగ్యకేంద్రమునకై దానరూపముగా నొసగిరి. అందోలు తాలూకా ఎం-ఎల్-ఏ శ్రీ బసవ మాణెయ్య ఈ కృషికి చేనుకపనిచేశారు. (ఒ-వి)

లేఖావళి

ఆర్. టి. సి. బస్సుల సైన్ బోర్డులమీద తర్జుమా

ఆర్యా!

ఎ-పి-ఆర్-టి బస్సుల సైన్‌బోర్డుల మీద యింగ్లీషునకు తెలుగుఅనువాదం చాలా ఘోరముగా నున్నది. 'ఉదాహరణకు-ఆంగ్లంలో కల్లూరు వయా సతాపూర్' అని ఉంటేతెలుగులోకల్లూరుద్వారా సతాపూరుఅని అనువదించబడియున్నది. ఇంకో ఉదాహరణ-ఆంగ్లంలో నిజామాబాద్ వయామల్లారం అని ఉంటే నిజామాబాద్ ద్వారామల్లారం అని తెనిగించబడింది. ఈ విధంగా చాలా సైన్‌బోర్డుల మీద వ్యతిరేక అర్థాన్ని చ్చేటట్లుగా తెనిగించబడి ఉన్నాయి. కనుక ప్రజలు చాలా తికమక పడుచున్నారు. కనుక ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అధికారులు బస్సులమీది సైన్‌బోర్డులమీద తెలుగు తర్జుమా సక్రమంగా ఉండేందుకు తగు చర్య గైకొనవలెనని మనవి చేయుచున్నాను-

భవదీయుడు
జి. ఆర్. కె. రెడ్డి
బోధన్.

—.—

కేంద్ర పార్లమెంటుహాలులో ప్రకాశం చిత్రపటానికి చోటు లేదా?

ఆర్యా!

ఢిల్లీలోని పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో పండిట్ మోతీలాల్ నెహ్రూ, లాలా లజపతిరాయ్, బాలగంగాధరతిలక్ మున్నగు ప్రముఖ నాయకుల చిత్రపటాలు ఆవిష్కరించబడిన విషయం సర్వజన విదితమే ఇటీవల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేతాజీ, మరికొందరు బెంగాలీ నాయకుల చిత్రపటాలను పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆవిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వానికి బహూకరించిందన్న వార్తవచ్చింది. ఆ తరువాత శ్రీమతి సరోజినీ నాయుడు చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆవిష్కరించడానికి ప్రధాని నెహ్రూ సమ్మతించారని మరొక వార్త వచ్చింది.

దానిపై నేను స్వాతంత్ర్య సమరంలో సర్వస్వం త్యాగంచేసిన "ఆంధ్రకేసరి" శ్రీ ప్రకాశంగారి చిత్రపటాన్ని కూడా పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆవిష్కరించాలని సూచిస్తూ ప్రధాని నెహ్రూకు ఒక జాబు వ్రాశాను-

దానికాయన సమాధానమిస్తూ "ఇక ఎవ్వరి చిత్రపటాలను పెట్టడానికి పార్లమెంటు సెంట్రల్ హాలులో చోటు లేదని, మౌలానాసాహెబ్, శ్రీమతి సరోజినీ నాయుడు, శ్రీ సి. రాజగోపాలాచారిగార్ల పటాలకు మాత్రం స్థలం "రిజర్వు చేయబడింద"ని వ్రాశారు.

ఈ సమాధానం చాలా విచిత్రంగాను, ఆంధ్రులకు అవమాన కరంగా నూవుంది-

కాగా, ఆంధ్ర ప్రభుత్వం కూడా బెంగాల్ ప్రభుత్వంవలె ధైర్యంగా ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, "ఆంధ్రకేసరి" ప్రకాశంగారి చిత్రపటం పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆవిష్కరించబడేట్టు చూడాలి.

ఈ విషయంలో రాజకీయాలతో నిమిత్తం లేకుండా పార్లమెంటులోని అన్ని వర్గాల ఆంధ్ర ప్రతినిధులు సమైక్యాందోళన చేయాలి. అవసరమైతే ఆంధ్రశాసనసభ ఈ సందర్భంలో ఒక తీర్మానం చేయటంకూడా అవసరం.

ఇట్లు
తుర్లపాటి వెంకట కుటుంబరావు
ఎడిటర్, "ప్రజాసేవ" విజయవాడ.

—.—

కరీంనగర్, జన 5

సుప్రసిద్ధులయిన యువకవి శ్రీ సి. నారాయణరెడ్డి జన్మమండలమగు కరీంనగరంలో వారిని సన్మానించుట జిల్లాపౌరులెల్లరు కృతనిశ్చయులై ఆహ్వాన సంఘం యేర్పాటయింది- సన్మానసభలు జనవరి 13, 14 తేదీలలో జరుపబడుతాయి.

పేకమిటీ సిఫార్సుల్లో పండితుల ప్రస్తావన

లేనందుకు పామర్రు సభలో విచారం

పామర్రు, జనవరి 5

స్థానికబోర్డు హైస్కూలులో స్థానికోపాధ్యాయ పండిత పరిషత్తు సమావేశము జరిగింది. శ్రీ పి. వి. చలపతిరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, యస్. టి. జి. రాజమన్నారాచార్యులు పండితుల వేతనము లనుగురించి మాటలాడారు. ఇటీవల ప్రభుత్వము వారు ప్రచురించిన వేతన నివేదికలో పండితుల విషయము లేనందుకు అసంతృప్తిని వెల్లడించారు. పండితుల వేతనముల విషయమున పునరాలోచన చేయ ప్రభుత్వము వారిని గోరుచూ తీర్మానము గావించారు.

ఇటీవల పండిత మదన మోహన మాలవ్యాగారి జన్మదినోత్సవము శ్రీ భారతీసమితి ఆధ్వర్యమున జరిగింది. శ్రీ టి. వీరాంజనేయులు సభకధ్యక్షత వహించారు. శ్రీ యుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు చాగంటి శరభశాస్త్రం, టి. తిరుమలరావు శ్రీ మాలవ్యా పాండిత్య ప్రతిభా విశేషములను గురించి ప్రసంగించి తోహారులర్పించారు.

మికోయాన్ దృష్టినాకర్షించిన "డా॥ ఝివాగో"

వాషింగ్టన్, జనవరి 5

సోవియట్ ఉపప్రధాని మికోయాన్ నిన్న న్యూయార్కు ఎవెన్యూలో [వాషింగ్టన్ కూడలి ప్రాంతం] ఒక పుస్తకాల పావువంక కాస్సేపు దృష్టి సగుడ్చి చూశారు

అక్కడ ప్రదర్శింప బడిన వాటిలో ప్రధానంగా ఆకర్షిస్తున్న పుస్తకం "డా॥ ఝివాగో" ఇది నోబుల్ బహుమానాన్ని నిరాకరించిన సోవియటు రచయిత బోరిస్ పాస్టర్ నక్ వ్రాసింది.

మికోయాన్ ఏమీ వ్యాఖ్యానించలేదు.

—.—

రాష్ట్ర క్రైస్తవ రాజకీయ మహాసభ వాయిదా

హైద్రాబాదు, జన 5

శ్రీ కాసు వెంగళరెడ్డి డిసెంబరు 18 తేదీకి ముందే కన్వీనర్ పదవినుండి విరమించుకున్నందున వినుకొండలో జరుగవలసిన ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ రాజకీయ మహాసభ వాయిదాపడింది.

మహాసభకు వసూలు చేసిన విరాళము మొత్తం రూ- 95 కాని ఖర్చులు మాత్రంరూ-675-10 ఉన్నాయి. జె జె. వెస్లీ కన్వీనర్‌గా ఉండి సభ జరుపడానికి యేర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

4 వ సంయుక్తవారము

భాస్కర్ ప్రొడక్షన్స్

* పార్వతీకల్యాణం *

నటీనటులు :- * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి.

సాగర్ రాజేశ్వర్
హైద్రాబాదు సికింద్రాబాదు

మరియు మార్కండేయ - వరంగల్.

(Trupix) (ఛమ్రియారిలీజ్)

నేటి రాత్రి నేటి రాత్రి

నియోలైట్ ఫిలింస్ వారి

సన్ ఆఫ్ సిందబాద్

తారాగణం: ప్రేంనాథ్, జబీన్, నిషి, తివారీ, సుందర్, కక్కు, భగవాన్, పూర్ణిమ.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

కృష్ణా పిక్చర్‌హౌస్
హైద్రాబాద్. మల్లేపల్లి.

(Trupix) సినికార్పొరేషన్ రిలీజ్.

9-1-59 శుక్రవారము గొప్ప విడుదల.

ఎన్నడూ అబద్ధము చెప్పని ఒక అబద్ధమాడిన వాని గాథ.

శేఖర్ వారి

* ఆఖరిదాన్ *

తా॥ నూతన్, శేఖర్, జానీవాకర్, సుభాషోటి, జీవన్.

దర్శకత్వం: మహేష్‌కాల్. సంగీతం: మదన్ మోహన్.

తదుపరి మార్పు:

జమ్ ఉద్ & అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.

కమల్ - హైద్రాబాద్.

డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహత & కంపెని

నేటి రాత్రి నేటి రాత్రి

పారిజాత పిక్చర్స్‌వారి

ఫిర్ సుభహ్ హోగి

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచట్నీస్, జగదీష్‌సేఠి,

నిర్మాత & దర్శకుడు: రమేష్ సైగల్.

సంగీతం: ఖయ్యూమ్.

రెండు థియేటర్లయందు హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ కలదు.

ఒకేపర్యాయము: రాయల్ & లిబర్టి
హైద్రాబాద్. హైద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

అత్యుత్తమమైన పనితనమునకు

ఇండియా సూపర్

'ఆల్ పర్‌పస్' టయర్లు పేరుగాంచేయి!

ప్రత్యేకముగ డిజైనుచేయబడి రేయాన్ కేసింగుకో ఉన్న ఇండియా సూపర్ 'ఆల్ పర్‌పస్' టయరు అన్ని రోడ్లమీద ఉపయోగమునకు దివ్యమైనదని నిరూపించబడినది.

దాని బరువైన షోల్డర్లు కారణముగా అది గతుకుల రోడ్లమీద సున్నితముగ వెడుతుంది మరియు దాని సెంటర్ రైడింగ్ రిబ్ ఫలితముగా అది మంచి రోడ్లమీద చాల కాలము మన్నుతుంది.

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్



భారత రైతుకు చైనా ఆదర్శం

కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ పంజాబురావు దేశ్‌ముఖ్ యిటీవలనే చైనా పర్యటించి "అక్కడ చైనా రైతులు పెద్దపెట్టున లోతు దుక్కి దున్ని, ఒత్తుగానారునాటి, విపరీతంగా ఎరువులు వాడి ఆహార ధాన్యాల పంటను ఎన్నో రెట్లు అధికంగా పండిస్తున్నారు. ఎకరానికి 2450 బస్తాల వరకు పండించ గల్గుతున్నారు. కావున భారత రైతు చైనా రైతు నుండి అనేకం నేర్చుకోవాల్సి వుంది" అని అంటున్నారు.

ఉక్కు ఉత్పత్తిలో చైనా పద్ధతి

నేడు చైనా అంతటా తయారయ్యే ఉక్కు ఉత్పత్తి కుటీర పరిశ్రమ ప్రాతిపదికపై 8 కోట్ల 60 లక్షల మంది ప్రజలు పాల్గొంటూ చిన్న తరహా ఉక్కు బట్టీలలోనే తయారౌతోంది. ఇలాంటి బట్టీలు 10 లక్షలకు పైగా వున్నాయి. మన దేశాన్నుండి ఒక నిపుణుల బృందాన్ని పంపాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన.

చైనాలో లక్షలాది ఎరువుల ఫ్యాక్టరీలు

స్థానికంగా లభ్యమయ్యే అవకాశాలన్నింటినీ విని యోగించి తేలిక రకం పరికరాలన్నింటినీ ఉపయోగిస్తూ సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాలన్నిటా రసాయనిక ఎరువులు తెగుళ్ళను నివారించే మందులు తయారు చేయడానికి చైనా ప్రజలు చిన్న తరహా ఫ్యాక్టరీలను స్థాపించుకుంటున్నారు.

ఈ సంవత్సరాంతానికి 10 లక్షల 70 వేల టన్నుల వరకూ ఉత్పత్తి పెంచాలని చైనా ప్రజల లక్ష్యం.

పై వార్తలన్నీ ఏమి తెలియజేస్తున్నాయి?

నవచైనా తన విజయాలద్వారా యింతవరకెన్నడూ ప్రపంచమే ఎరుగని అభివృద్ధిని సాధించుకుంటూ సాగిపోతోందని రుజువవుతోంది.

ఇంతటి మహత్తర విజయాలను నవచైనా యెలా సాధించిందో తెలుసుకోవాలంటే

చదవండి! చందాదారుగా చేరండి!

చైనా పిక్టోరియల్

హిందీ, ఇంగ్లీషులలో చైనా నుండి వెలువడే సచిత్ర పక్షపత్రిక

అందరికి అవకాశమును కలిగించుచూ తగ్గింపు చందారేట్లు

1959 ఫిబ్రవరి నుండి సం॥ర చందా రు. 10/- లు

జనవరి 31 లోగా చేరితే సం॥ర చందా రు. 3/- మాత్రమే

(అందమయిన క్యాలెండరు ఉచితం)

2 సం॥ల చందా రు. 6/- లు మాత్రమే

(క్యాలెండరు గాక ఒక పిక్టోరియల్ ఆల్బమ్ కూడా ఉచితం)

వెంటనే ఈ క్రిందివారికి చందాలు పంపండి:

విశాలాంధ్ర ప్రచురణాలయం, బకింగ్‌హాంపేట, విజయవాడ-2

పీపుల్సు బుక్ హౌస్, నెహ్రూరోడ్, హైదరాబాద్

కజకస్తాన్‌లో బాక్సయిటు గనులు

మాస్కో, జనవరి 5

పశ్చిమ కజకస్తాన్‌లో ఈ సంవత్సరం బ్రహ్మాండమైన బాక్సయిట్ నిధులు కనుగొన బడ్డాయి. అల్యూమినియం పరిశ్రమకు సోవియట్ దేశంలో ముడివస్తువులు అపారంగా ఉన్నాయని చెప్పవచ్చును. ఈ విషయంలో సోవియటు దేశం ప్రథమ స్థానాన్ని అలంకరిస్తున్నది. ఈ ముడివస్తువులను బయటికి తీసినట్లయితే ఇంజనీరింగు పరిశ్రమకు అల్యూమినియం ఒక ప్రధాన వస్తువుగా లభిస్తూఉంటుంది. ట్రాక్టర్లు, మోటారుబండ్లు, వ్యవసాయ యంత్రాలలో ఉక్కుకు బదులుగా తేలికగాను, గట్టిగానుండే అల్యూమినియం యొక్క మిశ్రమలోహాలు ఉపయోగింప బడుతాయి.

క్రాస్నొయార్స్కు ప్రాంతంలో ప్రపంచంలోకల్లా పెద్దదయిన అల్యూమినియం యంత్రాగారం నిర్మింప బడుతున్నది.

శ్రీ చెరుకుమల్లి హనుమయ్య ఆదిమవాస గరల్సు హాస్టల్

మధిర, జన 5

ఖమ్మంజిల్లా మధిర పట్టణంలో ఆదిమవాస గరల్సు హాస్టల్ కై మునిసిపాలిటీ చెయిర్మన్ శ్రీ చెరుకుమల్లి హనుమయ్య డిసెంబరు 31న రెండు వేల రూపాయల కిమ్మతుగల వెయ్యి చదరపు గజముల స్థలమునుఅందులోని రాతి కట్టడముగల మంచినీటి నూతితో సహా విశాలమిస్తూ ప్రకటించారు.

ఇక్కడ నిర్మింపబడే హాస్టల్‌కు "శ్రీ చెరుకుమల్లి హనుమయ్య ఆదిమవాస గరల్స్ హాస్టల్ అని నామకరణంచేయ నిశ్చయించబడింది."

(ఒ—వి)

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య షష్టిపూర్తి వ్యత్సవ విశేషాలు

బందరు, జనవరి 5

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య షష్టిపూర్తి ప్రత్యేకముగా నిర్మింప బడిన పందిరిలో బందరు పట్టాభి భవనములో డిసెంబరు 31 వ తేదిన జరిగినది. నాటి వుదయము నాదస్వర కోవిద శ్రీ దాలిపర్తి పిచ్చహరి నాదస్వర వాద్యముతో ఉత్సవం ప్రారంభించబడెను. రాష్ట్రమంత్రులు శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, కళా వెంకట రావు, కె. వి. రంగారెడ్డి, వల్లూరు బసవరాజు, బ్రహ్మానంద రెడ్డి, సంజీవయ్య, కె. వి. నరసింగరావు, యస్. బి. పి. పట్టాభి రామారావులు, శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు, అయ్యదేవర కాళేశ్వరరావు, చెరుకువాడ వెంకట నరసింహం, మొసలికంటి తిరుమలరావు, పిడతల రంగారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి మంతెన వెంకటరాజు, యం.ఆర్. అప్పారావు మొదలు అనేక మంది కాంగ్రెసు పెద్దలు నాయకులు పార్లమెంటు అసెంబ్లీ, కౌన్సిలు సభ్యులు ఈ సన్మానోత్సవములో పాల్గొనిరి. షష్టిపూర్తి సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు (యం.పి.) శ్రీ కళా వెంకటరావును సన్మానోత్సవమునకు అధ్యక్షత వహించ వలసినదిగా కోరినారు. బాలికలు "మా తెనుగు తల్లికి మల్లెపూదండ' అనే ప్రార్థన పాడిరి. అధ్యక్షుల ప్రారంభోపన్యాసమైన తర్వాత శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య షష్టిపూర్తి హాలుకు ప్రారంభోత్సవం చేసిరి. శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీ బ్రహ్మయ్య చిత్రపటావిష్కరణ చేసిరి. శ్రీ పిడతల రంగారెడ్డి పతాకోత్సవము చేసిరి. సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు సన్మాన పంచికను సమర్పిస్తూ చందన తాంబూలాదులతో బ్రహ్మయ్య దంపతులకు ఖద్దరు, వస్త్రములు సమర్పించిరి. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, చెరుకువాడ నరసింహం మున్నగువారు బ్రహ్మయ్యను ఆశీర్వదిస్తూ వుపన్యసించిరి. శ్రీ కొండావెంకటరంగారెడ్డి శ్రీ బ్రహ్మయ్య గావించిన దేశసేవను ప్రశంసిస్తూ వుపన్యసించిరి. కృష్ణా జిల్లానుంచి వచ్చిన కాంగ్రెసు పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు ఖద్దరు వస్త్రములు సమర్పించిరి. శ్రీ మండలి వెంకట కృష్ణారావు వందన సమర్పణతో కార్యక్రమము ముగిసెను.

సాయంత్రం బందరు కృష్ణాజిల్లా కాంగ్రెసు భవనమునుండి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ చెరుకువాడ వెంకట నరసింహం, శ్రీ మండలి వెంకట కృష్ణారావులను చక్కగా అలంకరించబడిన రెండెడ్ల బండిలో కూర్చోపెట్టి 60 జతలయెడ్లతో పూరేగించుచూ మున్సిపల్ పార్కులో జరుగు బహిరంగ సభకు తీసికొని వెళ్ళిరి.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతను మున్సిపల్ పార్కులో పెద్ద బహిరంగసభ జరిగెను. సన్మాన సంఘాధ్యక్షులు, శ్రీ మండలి కృష్ణారావు స్వాగతము చెప్పిరి. కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ శుభాశీస్సులతో కార్యక్రమం ప్రారంభించబడెను. శ్రీ యుతులు బి. యస్. మూర్తి, తుమ్మల సీతారామయ్య చౌదరి మొదలగువారు పద్యములు చదివి తమ ఆశీస్సులను అందజేసిరి. శ్రీ నీలం సంజీవరెడ్డి మొదలగు మంత్రులు, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, చెరుకువాడ నరసింహం, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (యం. యల్. ఏ) మొదలగువారు శ్రీ బ్రహ్మయ్య దేశసేవను గురించి వుపన్యసించిరి. శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య తాను రచించినటువంటి "రైతు పెద్ద" గ్రంథమును, శ్రీ నంబూరు శ్రీనివాసరావు రచించిన "శ్రీ బ్రహ్మయ్య" బుర్రకథను శ్రీ బ్రహ్మయ్యకు అంకితము చేసిరి. ఈ రెండు పుస్తకములు షష్టిపూర్తి సన్మాన సంఘమువారు అచ్చు వేయించిరి. షష్టిపూర్తి సన్మాన మహోత్సవ సభలోను, బహిరంగ సభలోను రాత్రిం బవళ్లనక శ్రమించి సాహసోపేతముగా 50 వేల రూపాయలతో బ్రహ్మయ్య హాలును కట్టించిన శ్రీ మండలి వెంకట కృష్ణారావు (యం.పి.)ని వుపన్యాసకులు కొనియాడిరి.

టాకా కార్మికులకు వస్త్రదానం

భువనగిరి, జన 5

డిప్యూటీకలెక్టరు, టాకాఅధ్యక్షులు నగు ఎం. జావీద్దీన్ చే టాకాలో పని చేసే కార్మికులకు వస్త్రదానము జరిగినది.

డిప్యూటీకలెక్టరు యీ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్మికుడూ సహకార సంఘం తనదిగా భావించి రైతులు తీసుకవచ్చిన ధాన్యమును సక్రమముగా కాపాడి పనిచేయటం ధర్మముగా భావించి దేశసౌభాగ్యము కొరకు పాటుపడగలరని కోరారు.

వ్యక్తిహక్కులకు పరిపూర్ణ రక్షణ

చట్టాల్ని జాగ్రత్తగా అమలు జరపవలసిన అవసర మున్నదని సెతల్వాడ్ ప్రసంగం

న్యూఢిల్లీ, జన 5

భారత అటర్నీ జనరల్, జూరిస్టుల ఇండియన్ కమీషన్ అధ్యక్షుడు అయిన శ్రీ సెతల్వాడ్ నేడిక్కడ అంతర్జాతీయ జూరిస్టుల సమావేశంలో ముచ్చటిస్తూ ప్రాతినిధ్య సంస్థల క్రింద పనిచేస్తున్న దేశాలలో చట్టాల్ని అమలు జరపడానికి విజిలెన్సు అవసరం లేదనుకోవడం పొరబాటన్నారు.

సెతల్వాడ్ జూరిస్టుల అంతర్జాతీయ కాంగ్రెసుకు వచ్చిన ఆహ్వానితులకు స్వాగతం చెబుతూ ఆధునిక ప్రభుత్వాలు అనేక వనులలో చిక్కుకొని ఉన్నందున వ్యక్తిస్వేచ్ఛను కాపాడడానికి ఎప్పుడూ కనిపెట్టుకొని ఉండటం వ్యక్తిహక్కుల్ని పరిరక్షించే న్యాయశాఖ పరిపాలకుల కర్తవ్యమని ఆయనన్నారు.

నియంతృత్వంవైపు దారితీసిన కొన్ని దేశాలలోని పరిస్థితులు అంతర్జాతీయ జూరిస్టుల కమీషన్‌లాటి సంస్థకు చాల ఆందోళనకరమని ఆయనన్నారు. సైనిక నియంతృత్వం అంటే శాసనాన్ని మొత్తానికి రద్దు చేయడమే అవుతుంది.

ఈ సమావేశం ప్రజాస్వామ్య ఆదర్శాలు, స్వాతంత్ర్య సూత్రాలకు కట్టుబడియున్న దేశ రాజధానిలో జరగడం సమంజసంగా ఉందన్నారు.

హైదరాబాద్ ప్రాంత మెడికల్ కౌన్సిల్

హైదరాబాద్, జన 5

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర గవర్నర్ ఒక మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేశారు దీనికి అధ్యక్షుడు మెడికల్ సర్వీసుల డైరెక్టరు, సభ్యులు: ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ [ఎక్స్ ఆఫిషియో]. డా॥ ఎం. వై. అన్సారీ, ఎస్ పి. సైగల్, ఎస్-డబ్ల్యు- హార్డీకర్, దిగంబర్ సింగ్, డా॥ శ్రీమతి సత్యలేకర్, డా॥ పి. రామచందర్.

గూడూరులో హడ్తాళ్

గూడూరు, జనవరి 5

నెల్లూరు పోలీసు కాల్పులకు నిరసనగా జనవరి 1 న గూడూరులో పూర్తి హడ్తాళ్ జరిగింది. శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగ సభ కూడా జరిగింది. ఆహార సమస్య పట్ల ప్రభుత్వం లేఖర్వాశత్వం వెల్లడిస్తున్నందుకు పలువురు విమర్శించారు. జిల్లా అంతటా సరసధరల దుకాణాలు తెరిపించి రూపాయికి 2 శేర్ల బియ్యము అమ్మించాలని కోరుతూ తీర్మానించబడింది.

అంతర్ రాష్ట్ర బియ్యం వ్యాపారాన్ని నిరోధించాలని కూడా మరో తీర్మానం చేయబడింది.

నెల్లూరు అల్లర్ల సందర్భంగా అరెస్టయినవారిని వెంటనే నిర్నిబంధంగా విడుదలచేయాలని యీ సభలో కోరబడింది. సభలో శీయుతులు వి. రమణ సి హెచ్. రాఘవయ్య, పార్థసారథి, కె. వెంకట సుబ్బయ్య ప్రసంగించారు.

సిలోన్ సమ్మె విరమణ

కొలంబో, జనవరి 5

రెండు వారాలుగా సమ్మె చేస్తున్న సిలోన్ వాణిజ్య బ్యాంకులకు చెందిన 4000 మంది ఉద్యోగులు నేడు సమ్మె విరమించారు.

ఇతర రాజకీయపార్టీలతో సహకారం

తమపార్టీ సంసిద్ధతపై శ్రీ అజయఘోష్ వివరణ

ఖమ్మం, జనవరి 5

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ గత రాత్రి యిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు యితర రాజకీయ పార్టీలతో సహకరించడానికి తమ పార్టీ ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ మహాసభ ముగియడంతో ఏర్పాటయిన యీ బహిరంగసభకు సుమారు60 వేలమంది ప్రజలుహాజరైరి:

పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వం నెలకొనడం భారతదేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యానికి చాలదెబ్బఅన్నారు. ఆ దేశంలో ప్రజాస్వామ్యం రద్దుకావడానికి అమెరికా పెట్టుబడిదార్లు ఏజంట్లు కారకులన్నారు. అక్కడ స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే పాకిస్తాన్ పై తమ ఆధిపత్యం పోతుందని వారు భావించారు.

భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, స్వాతంత్ర్యాల పరిరక్షణకు ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలని ఆయనన్నారు.

తమకు వ్యతిరేకంగా ఓటు చేసిన కేరళ ప్రజలపై కాంగ్రెసు వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. వచ్చే జనరల్ ఎన్నికలతో ఆంధ్ర ప్రదేశ్‌లో కూడ కాంగ్రెసు పాలనకు స్వస్తిజరగగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. [పి. టి. ఐ.]

రష్యారాకెట్ తిరిగి భూమికి రావచ్చునట

సోవియట్ శాస్త్రవేత్త భావం

మాస్కో, జనవరి 5

ప్రస్తుతం సూర్యుని చుట్టూ తిరుగుతున్న రష్యారాకెట్ ఎప్పుడో ఒకసారి భూమికి తిరిగి రావచ్చునని సోవియట్ శాస్త్రవేత్త కు శార్కిన్ నేడు "ప్రావ్దా" పత్రికలో వ్రాశారు.

రాకెట్ ప్రయోగింపబడిన చోటనే రాకెట్, భూమిని కలుసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ఈ రాకెటు గమనంపై ఉపన్యాసాలు వినడానికి మాస్కోప్లేనెటేరియంవద్ద టికెట్ల కొరకు నేలాది మాస్కోప్రజలు క్యూలో నిలబడినారు.

INTRODUCING

Havmor's

the richest ICE CREAM

ఇండియాలో 3 శతాబ్దముల నుండి ఐస్‌క్రీమ్

మరియు బొంబాయిలో విచ్‌గైర్ ఐస్‌క్రీమ్

తయారుచేయువారు ఇప్పుడు సికింద్రాబాద్ & హైదరాబాద్

జంటనగరములలో

హామర్స్ ఐస్‌క్రీమ్‌ను ప్రవేశపెట్టుచున్నారని

తెలుపుటకు సంతసించుచున్నారు.

దొరుకు ప్రదేశములు:

ఐస్‌క్రీమ్‌బార్ - అజంతాగేట్ బయటిప్రదేశమున

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము- హైదరాబాద్.

సంక్రాంతికి ప్రత్యేక స్టాకు

రేపే సా॥ 6-0 గం॥ నుండి

బ్రహ్మాండమైన విడుదల.

ఓ కేవ్యాయము:

ప్యాలెస్ & అజంతా సినిమా

హైదరాబాదు. సికింద్రాబాదు. వరంగల్.

గురు, శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 2-30, 6-0 & 9-30 గం॥

నవయుగ విడుదల.

rupix]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

రిజిస్టరైన వి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లవద్దనుండియు ప్రతిధివహించిన సంస్థలవద్దనుండియు దిగువ పేర్కొన్న పనులకై సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	అగ్రిమెంట్ పద్ధతి	చలానా రూపంలో మాత్రమే టెండరుతోపాటు పంపవలసిన బయానా ధనం
1. సికింద్రాబాదు మారేడుపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ భవనము. వర్క్‌షాపు నిర్మాణం- లేస్ మెంటు లెవల్ వరకు మాత్రమే. ప్రధాన భవనము మరియు 8 లేస్ వర్క్‌షాప్.	రూ. 1,06,000	పూర్తికంట్రాక్టు	రు. 2650

1. టెండర్లు 4-2-59 తేది సా. 3-30 గం. వరకు స్వీకరించబడును.
2. 4-2-59 తేది సా. 4 గంటలకు దిగువ సంతకంచేసిన అధికారిచే టెండర్లు తెరువబడును.
3. రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతోసహా టెండరు పత్రములు 21-1-59 నుండి 28-1-59 వరకు యీ రెండు రోజులుకూడా ఆఫీసుపనిచేయు రోజులలో, పనిచేయువేళలలో రు. 10-25 న. పైన వెలకు విక్రయించబడును. ఈ సొమ్ము యే పరిస్థితుల్లోనూ యివ్వబడదు.
4. అగ్రిమెంటు బాండు సంతకంచేసిన తేదియే మార్కవుట్ తేదీగా పరిగణించి, అప్పటినుండి 6 నెలలలోగా పని యావత్తు పూర్తిచేయవలెను.
5. ఆదాయం పన్ను, క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లుమాత్రమే యీ పనులకు టెండర్లు పంప నర్హులు.
6. ఈ పని యం. డి. యస్. యస్. అనుసరించి జరుగవలెను.

సం. కె. రామస్వామి,

సూ. ఇం. పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్స్, సర్కిల్ హైదరాబాద్.

Edited Printedand Published by N. NarothamReddy M A forthe Golkonda Publication Ltdat the GolkondaPress Hyderabad A P